విశాఖపట్టణం
శుక్రవారం 27 మార్చి 2026

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 9 సంచిక: 62 వెల: రూ.5/- పేజీలు: 8

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool



# అమరావతికి చట్టబద్ధత

## కేబినెట్‌లో కీలక నిర్ణయం

2

# 13 మంది సజీవ దహనం

తెల్లవారుజామున తెల్లారిన బతుకులు

ట్రావెల్ బస్సులో చెలరేగిన మంటలు


అద్దాల మధ్య ఇరుక్కుని హాహాకారాలు

బస్సును టిప్పర్ ఢీకొనడంతో ప్రమాదం

మార్కాపురం జిల్లా రాయవరం వద్ద ఘటన

మోడీ, బాబు, రేవంత్, పవన్ తీవ్ర దిగ్భ్రాంతి





(మార్కాపురం - జయజయహే)

తెల్లవారుతున్న వేళ, బతుకులు తెల్లారిపోయాయి. గమ్యస్థానాన్ని కాసేపట్లో చేరుకుంటామనేలోపే, మృత్యువు అగ్నికీలల రూపంలో కబళించింది. మార్కాపురం జిల్లాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రయాణికుల ప్రాణాలు తీసేసింది మరో ట్రావెల్స్ బస్సు. డ్రైవర్ నిర్లక్ష్యానికి 13మంది ప్రాణాలు కోల్పోయారు. నిద్రలో ఉన్నవాళ్లు నిద్రలో ఉన్నట్టే సజీవ దహనమైపోయారు. ప్రాణాలు కాపాడుకునే ప్రయత్నంలో మరికొందరు బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని తగలబడిపోయారు. మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర ఈ ఘోర విషాదం జరిగింది. మార్కాపురం జిల్లా రాయవరం దగ్గర సీటర్ కమ్ స్లీపర్ నాన్ ఏసీ బస్సు టిప్పర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధం కావడంతో 13 మంది సజీవదహనమయ్యారు. మృతుల్లో మహిళలు, చిన్నారులు కూడా ఉన్నారు. కొందరు బస్సులోనే సజీవదహనమైపోగా.. మరికొందరు ప్రాణాలు కాపాడుకునే క్రమంలో బస్సు అద్దాల మధ్య ఇరుక్కుని మంటల్లో కాలిపోయారు. ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ప్రయాణికులు ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం 26మందిని మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వీళ్లలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉంది. హరికృష్ణ ట్రావెల్స్ బస్సు.. జగిత్యాల నుంచి నెల్లూరు జిల్లా కలిగిరి వెళ్లుండగా ఈ ప్రమాదం జరిగింది. పలకల ..మిగతా 2లో



# ఏం చెబుతారో..!

నేడు సీఎంలతో మోడీ సమావేశం

వర్చువల్ ద్వారా జరగనున్న భేటీ

పశ్చిమాసియా స్థితిగతులపై చర్చించే ఛాన్స్

ఏ పరిస్థితినైనా ఎదుర్కోవాలంటూ ఇటీవల వ్యాఖ్య

మోడీ ప్రసంగంపై దేశ ప్రజలు ఆసక్తి

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

ఇరాన్, ఇజ్రాయెల్–అమెరికా మధ్య యుద్ధం కొనసాగుతోంది.. గల్ఫ్‌లో పరిస్థితులు మరింత ఉద్రిక్తంగా మారాయి.. దీంతో యుద్ధం ప్రభావం ప్రపంచమంతా కనిపిస్తోంది.. ముఖ్యంగా గ్యాస్, చమురు సరఫరా తగ్గడంతో పలు దేశాల్లో తీవ్ర ప్రభావం కనిపిస్తోంది.. ముఖ్యంగా భారత్ లో సైతం గ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత కనిపిస్తోంది.. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ.. శుక్రవారం అన్ని రాష్ట్రాల సీఎంలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా భేటీ కానున్నారు. పశ్చిమాసియా పరిస్థితులపై చర్చించనున్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడనున్న ప్రధాని మోదీ.. పశ్చిమాసియా పరిస్థితులతోపాటు.. దేశంలో ..మిగతా 2లో

# రెండు నెలలకు సరిపడా నిల్వలు

## పెట్రోల్, డీజిల్ కొరత లేదు

తప్పుడు ప్రచారాలు నమ్మవద్దు.. మరోసారి స్పష్టం చేసిన కేంద్రం



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

దేశంలో పెట్రోల్, డీజిల్ నిల్వలపై కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పందించింది. దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత అంటూ సోషల్ మీడియా ప్రచారం జరుగుతుండటం, బంక్‌ల వద్ద వాహనదారులు క్యూలు కడుతుండటంపై కేంద్రం ప్రకటన చేసింది. దేశంలో ఇంధన సరఫరా పూర్తిగా సురక్షితంగా, స్థిరంగా ఉందని వెల్లడించింది. దేశంలో ఎక్కడా పెట్రోల్, డీజిల్, ఎల్‌పిజి ..మిగతా 2లో

# ఒక్క మాటతో చంపేయగలం

బాడీ షేమింగ్ అహంకారానికి నిదర్శనం

సంస్కారం ఉంది.. దూషణల మా నైజం కాదు

జగన్ మైండ్ సెట్ ఏంటో ప్రజావేదిక కూల్చివేతతో తెలుసు

దిగజారుడు రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు

జగన్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి పెమ్మసాని మండిపాటు



2

# పాల కల్తీపై స్వచ్ఛంద విచారణ

సుమోటోగా స్వీకరించిన ఎన్ హెచ్ ఆర్సీ

రాజమండ్రిలో 16 మంది చిన్నారుల మృతి

రెండు వారాల్లో సమగ్ర నివేదిక



(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

తూర్పు గోదావరి జిల్లాలో ఫిబ్రవరి మధ్య నుండి కల్తీ పాలు సేవించడం వల్ల 16 మంది మరణించినట్లు వచ్చిన వార్తలపై ఎన్ హెచ్ ఆర్సీ స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించింది. రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి, డీజీపీకి నోటీసులు జారీ చేసింది.. కల్తీ పాల వల్ల సంభవించిన మరణాలపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని కోరింది. నివేదికలో బాధితుల ఆరోగ్య పరిస్థితి, దర్యాప్తు పురోగతి, అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ఏదైనా ..మిగతా 2లో

# గోల్డెన్ టైమ్..!

రాజకీయాల్లో మహిళల హవా

ప్రతీ ముగ్గురిలో ఒక స్త్రీకి ఛాన్స్

రాష్ట్రంలో 80 సీట్లు మహిళా ప్రాతినిధ్యం

తెలంగాణలోనూ అదే సీన్

(ప్రత్యేక ప్రతినిధి - జయజయహే)

తెలుగు రాష్ట్రాల రాజకీయాల్లో గతంలో ఎన్నడూ లేని విధంగా ఒక భారీ మార్పు రాబోతోంది. నియోజకవర్గాల పునర్విభజనతో పెరగనున్న సీట్లు, మహిళా రిజర్వేషన్ బిల్లు అమలులోకి రానుండటంతో, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయ యవనికపై మహిళా నేతల హవా మొదలుకానుంది. ఇప్పటి వరకు పురుషాధిక్య రాజకీయాల్లో అవకాశాల కోసం ఎదురుచూసిన ..మిగతా 2లో




## ఛారేమీ చేశాడు పాపం...

# మాకెందుకంటింది నేరం!



ఫిర్యాదు అంతా అనుమానాల పుట్ట.. రాజ గురువు చెప్పినట్టే ఇరికించే కుట్ర

30 మంది సంతకాలు చేస్తే విచారణకు వచ్చింది ఆ నలుగురే

మిగతా వాళ్ల విచారణ అక్కర్లేదా.. 8 గంటల పాటు సుధీర్ఘ విచారణ

(జయ జయహే బ్యూరో - విశాఖపట్నం)

కేజీహెచ్ ఆఫీస్ కి చెందిన ఓ సూపరింటెండెంట్‌ని బద్నాం చేసే లక్ష్యంగా వైద్య విభాగ అధికారగణం పావులు కదుపుతోంది. గత ఆరు మాసాలుగా ఆయనపై కక్ష పెంచుకున్న పాలకగణం మహిళలతో ఫిర్యాదు చేయించి మరీ తాము అనుకున్న కుట్రలో బలిపశువును చేస్తున్నారు. కేజీహెచ్ నుంచి సరెండర్ చేసే దిశగానే కుట్ర జరుగుతున్నట్టు అధికారిక వర్గాల నుంచి తెలుస్తోంది. అందుకనుగుణంగానే ఆగమేఘాలపై ఫిర్యాదు తయారీ...సంతకాల సేకరణ... సూపరింటెండెంట్‌కు అందజేయడం...ఆమె విచారణ కమిటీని నియమించడం...కమిటీ నోటీసులు జారీ చేయడం...విచారణ జరిగిపోవడం...నివేదిక రూపు దిద్దుకోవడం...చర్యలకు సిఫార్సు చేయడం... వంటివన్నీ ..మిగతా 2లో

# నేడు తీవ్ర వడగాల్పులు

రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు

విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరిక

2

# మొరగడం కుక్కల నైజం

వైసీపీది అనవసరం రాద్ధాంతం

మరోసారి పీసీసీ చీఫ్ షర్మిల మండిపాటు



2

For a pure tomorrow.. జయహో

# ఒక్క మాటతో చంపేయగలం

**బాడీ షేమింగ్ అహంకారానికి నిదర్శనం**

**సంస్కారం ఉంది.. దూషణల మా నైజం కాదు**

**జగన్ మైండ్ సెట్ ఏంటో ప్రజావేదిక కూల్చివేతతో తెలుసు**

**దిగజారుడు రాజకీయాలకు ప్రజలే బుద్ధి చెబుతారు**

**జగన్ వ్యాఖ్యలపై కేంద్ర మంత్రి పెమ్మసాని మండిపాటు**

(గుంటూరు - జయజయహే)



వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడిపై చేసిన వ్యక్తిగత విమర్శలకు కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ అత్యంత ఘాటుగా స్పందించారు. గుంటూరులో బ్రహ్మానందరెడ్డి స్టేడియం అభివృద్ధి పనులను ప్రారంభించే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజమే కానీ, ఒకరి శారీరక ఆకృతిని బాడీషేమింగ్ చేయడం హీనమని మండిపడ్డారు. చంద్రబాబు వయస్సును, శరీరాకృతిని ఉద్దేశించి జగన్ చేసిన వ్యాఖ్యలు ఆయన అహంకారానికి నిదర్శనమని పెమ్మసాని విమర్శించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో పెను సంచలనం సృష్టించాయి. చంద్రబాబును ఉద్దేశించి జగన్ పిచ్చిపిచ్చిగా మాట్లాడితే సహించేది లేదు.. ఆయన్ని ఒక్క మాటతో చంపేయగలం, కానీ మాకు సంస్కారం ఉంది అంటూ తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. మా విలువలు, పెరిగిన పద్ధతి మమ్మల్ని అడ్డుకుంటున్నాయన్నారు. వ్యక్తిగత దూషణలకు దిగడం జగన్ నైజమని విమర్శించిన పెమ్మసాని.. దమ్ముంటే రాజకీయంగా తమను ఎదుర్కోవాలని సవాలు విసిరారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతివిమర్శలు సహజం. కానీ హద్దులు దాటి మాట్లాడితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. తమ నాయకుడు చంద్రబాబు నేర్పిన క్రమశిక్షణ వల్ల తాము సంయమనం పాటిస్తున్నామని స్పష్టం చేశారు. జగన్ హయాంలో అభివృద్ధిని విస్మరించి కేవలం ప్రతిపక్ష నాయకులను వ్యక్తిగతంగా దూషించడమే పనిగా పెట్టుకున్నారని పెమ్మసాని విమర్శించారు. చంద్రబాబు లాంటి అనుభవం ఉన్న నాయకుడిని అవమానించడం అంటే రాష్ట్ర ప్రజలను అవమానించడమేనని ఆయన పేర్కొన్నారు. గుంటూరు అభివృద్ధి కోసం తాము అహర్నిశలు శ్రమిస్తుంటే, జగన్ మాత్రం కేవలం బురదజల్లే రాజకీయాలకు పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. చి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రం మళ్లీ అభివృద్ధి పథంలో పయనిస్తోందని, ఇటువంటి సమయంలో అనవసర విమర్శలు మానుకోవాలని జగన్‌కు సూచించారు. తాము అధికారంలో ఉన్నామని విర్రవీగడం లేదని, ప్రజా సమస్యల పరిష్కారమే తమ లక్ష్యమని పెమ్మసాని స్పష్టం చేశారు. బాడీ షేమింగ్ వంటి దిగజారుడు రాజకీయాలు చేస్తే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు.

# మొరగడం కుక్కల నైజం



**వైసీపీది అనవసరం రాద్ధాంతం**

**మరోసారి పీసీసీ చీఫ్ షర్మిల మండిపాటు**

(కడప - జయజయహే)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆస్తుల వ్యవహారం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. వైఎస్ఆర్ ఆస్తులపై ఆయన సతీమణి వైఎస్ విజయలక్ష్మి రాసిన లేఖ సంచలనంగా మారింది. దీనిపై తాజాగా ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. లేఖపై వైసీపీ అనవసర రాద్ధాంతం చేస్తోందని ఆమె మండిపడ్డారు. ఆస్తుల విషయంలో తన తల్లి మాట్లాడొద్దని చెప్పినా.. వైసీపీ నేతలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. మట్నరగడం కుక్కల నైజం అంటూ షర్మిల ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# అమరావతికి చట్టబద్ధత

**కేబినెట్‌లో కీలక నిర్ణయం**

(అమరావతి - జయజయహే)

రాష్ట్ర రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే దిశగా రాష్ట్ర మంత్రివర్గం కీలక నిర్ణయం తీసుకుంది. సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి క్యాబినెట్ బ్రీఫింగ్‌లో ఈ విషయాలను వెల్లడించారు. పునర్విభజన చట్టం--2014లోని సెక్షన్-5ను సవరించి, సీఆర్డీఏ పరిధిలోని అమరావతిని రాష్ట్ర రాజధానిగా చేర్చాలని మంత్రివర్గం తీర్మానించింది. భవిష్యత్తులో ఎవరూ రాజకీయ కారణాలతో రాజధానిని మార్చకుండా ఉండేందుకు అసెంబ్లీలో కూడా ప్రత్యేక తీర్మానం చేయాలని నిర్ణయించింది. గత వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని దెబ్బతీసిందని విమర్శించిన మంత్రి, ఇప్పుడు శాశ్వత రాజధానిగా అమరావతిని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. అమరావతిని రాష్ట్ర ఆర్థిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇక న్యాయ వ్యవస్థ బలోపేతానికి హైకోర్టు సూచనల మేరకు 96 కొత్త కోర్టుల ఏర్పాటు, 1730 ఉద్యోగాల కేటాయింపునకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఈ నియామకాలను జాబ్ క్యాలెండర్‌లో చేర్చాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. వడ్డెర సొసైటీలకు 15 శాతం క్వారీ లీజులు కేటాయిస్తూ, సీనరేజీపై 50 శాతం రాయితీ ఇవ్వాలని నిర్ణయించారు. కుప్పంలో మహాత్మా జ్యోతిబా పూలే రెసిడెన్షియల్ స్కూల్‌లో సిబ్బంది నియామకానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. పట్టణాల్లో పెండింగ్ పన్ను బకాయిల పరిష్కారానికి సింగిల్ టైం సెటిల్‌మెంట్ విధానానికి ఆమోదం తెలిపారు. అదే సమయంలో పోలవరం ప్రాజెక్ట్‌కు సంబంధించి పునరావాస భూముల విలువ పెంపుతో పాటు, ఎకరాకు పరిహారం రూ.10 లక్షల నుంచి రూ.12 లక్షలకు పెంచారు. ఇందుకు రూ.565 కోట్లు అవసరమవుతాయని అంచనా వేశారు. అలాగే పోలవరం లిఫ్ట్ స్కీమ్ పనుల కొనసాగింపుకు అనుమతి ఇచ్చిన మంత్రివర్గం, కర్నూలు జిల్లా గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్‌లో లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలకు నిధులు మంజూరు చేసింది. పట్టణాల్లో పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లను 9 లక్షల వరకు పెంచేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించింది. పీఎన్‌జీ వినియోగదారులకు దీపం పథకం కింద రాయితీలు కొనసాగించనున్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న బస్సు ప్రమాదాలపై కూడా క్యాబినెట్ చర్చించి రోడ్ల నాణ్యత, వాహనాల అనుమతులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. ఇక అమరావతిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదాలపై ప్రభుత్వం అనుమానం వ్యక్తం చేస్తూ విచారణకు ఆదేశించింది. కొన్ని ఘటనలు ఉద్దేశపూర్వకంగా జరిగి ఉండొచ్చని భావిస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. మొత్తానికి, అమరావతిని శాశ్వత రాజధానిగా నిలబెట్టడమే కాకుండా, రాష్ట్ర అభివృద్ధికి కేంద్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించినట్లు స్పష్టం చేశారు.

# రెండు నెలలకు సరిపడా నిల్వలు

మొదటి పేజీ తరువాయి...

కొరత లేదని, అన్ని రిటైల్ అవుట్‌లెట్‌లు తగినంత సరఫరాతో సాధారణంగా పనిచేస్తున్నాయని స్పష్టం చేసింది. తప్పుడు సమాచారం, భయాందోళనలతో కూడిన కథనాలు పూర్తిగా నిరాధారమైనవని, పౌరులు అధికారిక వర్గాలను మాత్రమే విశ్వసించాలని సూచించింది. పుకార్లను వ్యాప్తి చేయకుండా ఉండాలని సూచించామని, ప్రతి పౌరునికి నిరంతరాయ ఇంధన లభ్యతను నిర్ధారించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంది. పెట్రోలియం శుద్ధిలో ప్రపంచవ్యాప్తంగా భారత్ 4వ స్థానంలో ఉంది. అలాగే ఎగుమతి చేసే దేశాల్లో 5వ స్థానంలో ఉంది. దీంతో దేశీయంగా పెట్రోల్, డీజిల్ నిల్వలు, లభ్యత పటిష్టంగా ఉన్నాయని, సరఫరాలో రేషన్ చేయమని ఏ రిటైల్ కేంద్రాలకు ఆదేశాలు ఇవ్వలేదని కేంద్రం తెలిపింది. ఇంధన కొతర వల్ల కొన్ని దేశాలు జాతీయ ఇంధన అత్యవసర పరిస్థితి ప్రకటించాయని, దేశంలో అటువంటి చర్యల అవసరం ఏమాత్రం లేదని తెలిపింది. ఇతర దేశాల్లో పెట్రోల్, డీజిల్ కొనుగోళ్లపై పరిమితులు విధిస్తున్నప్పటికీ.. దేశంలో అలాంటి పరిస్థితి రాదని తెలిపింది. కొన్ని పెట్రోల్ బంక్‌ల వద్ద భయాందోళనతో ప్రజలు కొనుగోలు చేస్తున్నప్పటికీ.. సోషల్ మీడియాలో ఉద్దేశపూర్వకంగా వ్యాప్తి చేసిన తప్పుడు సమాచారం వల్ల అలా జరుగుతున్నాయని స్పష్టం చేసింది. వినియోగదారులకు ఇంధనం నిరంతరం అందించేందుకు పెట్రోల్ బంక్‌లు పనిచేస్తున్నాయంది. కొరత లేకుండా చూసేందుకు బంక్‌లకు గతంలో అనుమతించిన ఒక రోజు క్రెడిట్‌ను మూడు రోజులకు పెంచడానికి కంపెనీలు చర్యలు తీసుకున్నట్లు కేంద్రం పేర్కొంది. "కేవలం 6 రోజులకు సరిపడ ఇంధన నిల్వలు మాత్రమే ఉన్నాయని సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. భారత్‌లో మొత్తం 74 రోజులకు సరిపడ రిజర్వ్ సామర్థ్యం ఉంది. వాస్తవ నిల్వ కవరేజ్ సుమారు 60 రోజులు ఉంది. ప్రపంచవ్యాప్తంగా ఎలాంటి పరిస్థితులు ఉన్నా.. రెండు నెలలకు సరిపడ సరఫరా అందుబాటులో ఉంది. ఎల్పీజీ కొరత లేదు. దేశంలో రిఫైనరీల్లో ఉత్పత్తి 40 శాతం పెరిగింది. దిగుమతి చేసుకోవాల్సిన గ్యాస్ కంటే ఎక్కువ ఉత్పత్తి జరుగుతుంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 800 టీఎంటీలతో కూడిన ఎల్పీజీ కార్గోలు దిగుమతికి సిద్ధంగా ఉన్నాయి. అదనను కొనుగోళ్లు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రతీ రోజు 50 లక్షలకుపైగా సిలిండర్లను సరఫరా చేస్తున్నాం. వాణిజ్య సిలిండర్ల కేటాయింపును 50 శాతానికి పెంచాం" అని పెట్రోలియం శాఖ స్పష్టం చేసింది.

# 13 మంది సజీవ దహనం

మొదటి పేజీ తరువాయి...

క్వారీ దగ్గర ఎదురుగా వస్తోన్న టిప్పర్‌ను ఢీకొట్టింది ట్రావెల్స్ బస్సు. బస్సు ఢీకొట్టడంతో టిప్పర్ డీజిల్ ట్యాంక్ నుంచి మంటలు చెలరేగి కొన్ని క్షణాల్లోనే తగలబడిపోయింది. బస్సు అద్దాలు పగలగొట్టి బయటపడేలోపే పొగతో ఉక్కిరిబిక్కిరి చేసింది. బస్సు నుంచి దిగడానికి వీల్లేకుండా అగ్నికీలలు వ్యాపించాయి. ప్రయాణికులంతా నెల్లూరు, మార్కాపురం జిల్లా వాసులుగా గుర్తించారు. బస్సు ప్రమాదంలో గాయపడ్డవారిని మార్కాపురం ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో 26మందికి ఆస్పత్రిలో చికిత్స అందిస్తున్నట్లు డాక్టర్లు చెప్పారు. వీరిలో ఏడుగురి పరిస్థితి విషమంగా ఉన్నట్టు వెల్లడించారు.

మార్కాపురం బస్సు ప్రమాద ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ప్రమాద ఘటనలో పలువురు మంది మృతి, కొందరికి తీవ్ర గాయాలపాలవడంపై సీఎం విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ముఖ్యమంత్రి సానుభూతి తెలిపారు. గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని సీఎం ఆకాంక్షించారు. బస్సు నిర్మల్ నుంచి నెల్లూరు వైపు వెళుతున్న నేపథ్యంలో బస్సు ప్రమాదంలో మృతిచెందిన వారు.. గాయపడిన వారి వివరాలు తెలుసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు. ఏపీ అధికారులతో మాట్లాడి పూర్తి వివరాలు సేకరించాలని సూచించారు. గాయపడిన వారికి మెరుగైన వైద్యం సహాయం అందేలా చూడాలన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలతో సీఎస్ రామకృష్ణారావు ఏపీ సీఎస్‌తో మాట్లాడారు. ప్రమాదంలో బస్సు పూర్తిగా దగ్ధమైందని మార్కాపురం సీఐ సుబ్బారావు తెలిపారు. -ఇప్పటివరకు 12మందికి పైగా మరణించారన్నారు. ట్రావెల్స్ బస్సు డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డినట్టు జ× సుబ్బారావు చెప్పారు. క్షతగాత్రులతో మార్కాపురం జీజీహెచ్ లో హృదయ విదారక దృశ్యాలు కనిపిస్తున్నాయి. ప్రమాదానికి గురైన బస్సులో ప్రయాణించి, గాయపడిన మనోహర్ విలపిస్తుండటం కలచివేస్తోంది. ఈ ప్రమాదంలో మనోహర్ తల్లి చనిపోవడం మరో విషాదం. మార్కాపురం ఆస్పత్రిలో చికత్స పొందుతున్న బాధితులను ఎమ్మెల్యే పరామర్శించారు. దగ్గరుండి చికత్స అందిస్తున్న తీరును పరిశీలిస్తున్నారు. కొందరి పరిస్థితి విషమంగా ఉందని, వాళ్లను ఒంగోలు తరలించే ఆలోచన చేస్తున్నట్టు ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చెప్పారు.

మార్కాపురం జిల్లాలో రోడ్డు ప్రమాదంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. బస్సులోని ప్రయాణికులు సజీవదహనం కావడంపై చంద్రబాబు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదంపై అధికారులతో మాట్లాడారు. ప్రమాదంలో గాయపడినవారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామని సీఎంకు అధికారులు వివరించారు. మృతుల సంఖ్యపెరిగే అవకాశం ఉందన్న సమాచారంపై సీఎం ఆందోళన చెందారు. బాధితులకు మెరుగైన వైద్యం అందేలా చూడాలని అధికారులకు సూచించారు. ప్రమాదానికి గల కారణాలపై సమగ్ర దర్యాప్తు జరిపి నివేదిక సమర్పించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. రోడ్డు ప్రమాదంపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విచారం వ్యక్తం చేశారు. 13 మంది సజీవ దహనం అయిన తెలిసి తీవ్ర దిగ్భ్రాంతికి లోనయ్యానన్నారు. ప్రమాదానికి గల కారణాల గురించి జిల్లా అధికార యంత్రాంగం నుంచి వివరాలు తీసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. బాధితులకు అండగా ఉంటానన్నారు. బస్సు ప్రమాదంపై మంత్రి గొట్టిపాటి రవి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, అధికారులతో ఫోన్‌లో గొట్టిపాటి రవి మాట్లాడారు. ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్న మంత్రి, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు. ప్రమాద విషయం తెలిసిన వెంటనే హోంమంత్రి అనిత, విజయవాడ నుంచి మార్కాపురం బయల్దేరారు. మార్కాపురం కలెక్టర్,ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడిన అనిత, ప్రమాద వివరాలు అడిగి తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అనిత హామీ ఇచ్చారు.

# ఛారేమీ చేశాడు పాపం...

# మాకెందుకంటింది నేరం!

మొదటి పేజీ తరువాయి...

చకచకా ఒకే ఒక్క వారంలో జరిగిపోతున్నాయంటే ఈ ఆస్పత్రి పాలకుల తీరేంటో చెప్పకనే చెబుతోంది. ఆస్పత్రి పరువు కాస్త ఆయన కారణంగా మంటగలసిపోతోందని తెగ బాధపడిపోతున్నారట పాపం. అంతకు ముందు ఒక్క అవినీతి మరకా లేదన్నట్టుగా...! ఇంటి గుట్టు లంక చేటన్నట్టు లంచాల కంచాలను లక్షల్లో మింగేస్తున్న వారందరినీ ఎదురొడ్డి మరీ నిలబడ్డ నిఖార్సైన వ్యక్తిని తమకు అడ్డులేకుండా చేసుకునే కుట్రలో బాధ్యుడిని చేయడంపై తోటి ఉద్యోగులే రగిలిపోతున్నారు. అందుకే ఫిర్యాదు సంగతి తెలీకుండానే ఆఫీస్ సమస్యలు రాద్దామంటే పెట్టిన సంతకాలను కాస్త ఆ తర్వాత తన తోటి ఉద్యోగిపై అసత్య ఆరోపణలకు పనికొచ్చాయని గ్రహించిన సదరు ఉద్యోగులంతా బుధవారం సుదీర్ఘంగా జరిగిన విచారణకు ఢుమ్మాకొట్టారంటేనే వాస్తవం అర్ధమవుతోంది. విచారణలో బాధితునికి 40 ప్రశ్నల పత్రం...ఇతరులకు 30 ప్రశ్నల పత్రం ఇచ్చి 8 గంటల పరీక్ష పెట్టారంటే విచారణ కమిటీ ఎంత లోతుగా ఇరికించాలని చూస్తుందో పసిగట్టవచ్చు. ఏళ్ల తరబడి అక్కడే సీట్లలో ఉంటూ...పాతుకుపోయిన వారి వెంట్రుక కూడా పీకలేని ఈ పాలకులు అన్యాయంగా ఒక సూపరింటెండెంట్ ను లక్ష్యంగా చేసుకుని మానసికంగా వేధించడం వెనుక భారీ ఆర్థిక లావాదేవీలే ఉన్నట్టు మిగిలిన ఉద్యోగులు భావిస్తున్నారు. ప్రతీ పనికి ఓ రేటు ఫిక్స్ చేసుకుని ఆ మొత్తం అందనిదే ఫైల్ కదపని మినిస్టీరియల్ ఉద్యోగులు కొందరు ఆ బిగ్ బాస్‌ను సంతృప్తి పరిచేలా ఈ నాటకాన్ని రక్తికట్టిస్తున్నారన్నది కొందరి వాదన. ఈ విచారణంతా ఓ నాటకీయంగా...సాగిపోతోంది.

# ఏం చెబుతారో..!

మొదటి పేజీ తరువాయి...

నెలకొన్న పరిస్థితులపై కూడా సీఎంలతో నేరుగా మాట్లాడనున్నారు. అయితే.. ఈ సమావేశంలో ప్రధాని మోదీ ఏం మాట్లాడనున్నారనేది ఉత్కంఠగా మారింది. కాగా.. పార్లమెంట్ సమావేశాల్లో ఇటీవల ప్రధాని మోదీ మాట్లాడుతూ.. కీలక వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.. పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితులతో దేశంలో ఇంధన కొరత నెలకొందని.. అయితే.. ఎలాంటి పరిస్థితులు వచ్చినా సిద్ధంగా ఉండాలని ప్రధాని మోదీ సూచించారు. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు దీర్ఘకాలం కొనసాగే అవకాశం ఉందని.. దేశ ప్రజలు ఏ సవాలునైనా ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలని ప్రధాని మోదీ రాజ్యసభలో ప్రసంగిస్తూ.. దేశప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ఇంధన భద్రత, భారతీయుల రక్షణపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఇంధన మార్కెట్ అతలాకుతలమవుతోందని.. దేశంలో కూడా ప్రభావం చూపే అవకాశం ఉందని పేర్కొన్నారు. తాము గల్ఫ్ దేశాలు, అమెరికా, ఇజ్రాయెల్, ఇరాన్ నాయకులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని.. చర్చలు, దౌత్యం ద్వారానే శాంతిని పునరుద్ధరించాలని భారత్ బలంగా నమ్ముతోందని.. అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# గోల్డెన్ టైమ్..!

మొదటి పేజీ తరువాయి...



ఎంతో మంది చైతన్యవంతులైన మహిళలకు ఇది నిజంగానే గోల్డెన్ టైమ్ అని చెప్పవచ్చు. ప్రతి ముగ్గురు ఎమ్మెల్యేలలో ఒకరు కచ్చితంగా మహిళా నేతే ఉండబోతుండటంతో, ఇరు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలు ఇప్పటి నుంచే మహిళా కేడర్‌ను సిద్ధం చేసే పనిలో పడ్డాయి. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ సీట్లు 50 శాతం పెరిగితే అందులో సుమారు 80 స్థానాలు మహిళలకే కేటాయించాల్సి ఉంటుంది. అలాగే తెలంగాణలో 60 స్థానాలు మహిళలకు రిజర్వ్ అవుతాయి. అంటే రెండు రాష్ట్రాల్లో కలిపి సుమారు 140 మందికి పైగా మహిళా ఎమ్మెల్యేలు చట్టసభల్లో అడుగుపెట్టబోతున్నారు. గతంలో కేవలం 10 నుంచి 15 శాతం లోపే ఉన్న మహిళా ప్రాతినిధ్యం, ఇప్పుడు ఏకంగా 33 శాతానికి పెరగడం రాజకీయ ముఖచిత్రాన్ని పూర్తిగా మార్చేయనుంది. గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళలకు రిజర్వేషన్లు ఉన్నప్పటికీ, చాలా చోట్ల భర్తలు లేదా కుటుంబ సభ్యులు ప్రాక్సీ లుగా పాలన సాగించేవారు. కానీ, అసెంబ్లీ స్థాయికి వచ్చేసరికి పరిస్థితి భిన్నంగా ఉండబోతోంది. ప్రస్తుతం సోషల్ మీడియా వాడకం, పెరిగిన విద్యావంతుల సంఖ్య, మహిళల్లో వచ్చిన రాజకీయ చైతన్యంతో సొంతంగా ఎదిగే నేతలకే ప్రాధాన్యత పెరగనుంది. పార్టీలు కూడా కేవలం డమ్మీ అభ్యర్థులను కాకుండా, ప్రజల్లో పట్టున్న, సొంతంగా గెలవగల సామర్థ్యం ఉన్న మహిళా నేతలకే టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన పార్టీలైన టీడీపీ, వైఎస్సార్‌సీపీ, జనసేన, బీఆర్ఎస్, కాంగ్రెస్ , బీజేపీలలో ద్వితీయ శ్రేణి మహిళా నాయకత్వం బలంగా ఉంది. నియోజకవర్గాల్లో పార్టీ కార్యకలాపాలు నిర్వహించడం, ప్రజా సమస్యలపై గళం విప్పడం వంటి పనుల్లో మహిళలు చురుగ్గా పాల్గొంటున్నారు. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్లు ఖచ్చితం కావడంతో, ఇప్పటి వరకు తెర వెనుక ఉండి పనిచేసిన మహిళా నేతలు ఇప్పుడు నేరుగా ప్రజల ముందుకు వచ్చి తమ నాయకత్వ లక్షణాలను నిరూపించుకోవడానికి సిద్ధమవుతున్నారు. ఇది రాజకీయాల్లో ఒక రకమైన వడపోత కు దారితీసి, అసలైన సమర్థులైన మహిళా నేతలను బయటకు తీస్తుంది. మహిళా రిజర్వేషన్ల వల్ల కేవలం లింగపరమైన ప్రాతినిధ్యమే కాకుండా, సామాజిక సమీకరణాలు కూడా మారుతాయి. రిజర్వ్‌డ్ నియోజకవర్గాల్లో మహిళా నేతల ఎంపిక కోసం పార్టీలు కొత్త వ్యూహాలను రచించాల్సి ఉంటుంది. మహిళా ఓటర్లు అత్యధికంగా ఉన్న తెలుగు రాష్ట్రాల్లో, ఒక మహిళా నేత ఎన్నికల బరిలో ఉంటే మహిళా ఓటింగ్ శాతం పెరగడమే కాకుండా, విద్య, ఆరోగ్యం, తాగునీరు వంటి మౌలిక సమస్యలపై చర్చ ఎక్కువగా జరుగుతుంది. ఇది రాజకీయాల్లో క్వాలిటీ ని పెంచుతుందనడంలో సందేహం లేదు. తెలుగు రాష్ట్రాల్లో మహిళా నేతలకు రాబోయే ఐదేళ్లు అత్యంత కీలకం. అవకాశాల కోసం ఎదురుచూసే దశ నుంచి, అవకాశాలను శాసించే దశకు వారు చేరుకోబోతున్నారు. పార్టీలు కూడా తమ గెలుపు గుర్రాలను వెతుక్కునే క్రమంలో మహిళా అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తున్నాయి. చట్టసభల్లో మహిళల భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో మానవత్వం, పారదర్శకత పెరుగుతాయని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ మార్పు కేవలం రాజకీయాలకే పరిమితం కాకుండా, సమాజంలోని అన్ని రంగాల్లో మహిళల సాధికారతకు బాటలు వేయనుంది.

# పశుపక్ష్యాదుల పరిరక్షణ కోసం కృషి చేయాలి

**వన్యప్రాణుల పరిరక్షణ మన బాధ్యత**

**వేసవిలో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి.**

**మన ఇంటి పిచ్చుకలకు మనమే గూళ్ళు ఏర్పాటు చేయాలి: జెవి రత్నం**

**ఏలూరు జయ జయహే**






పశుపక్ష్యాదుల పరిరక్షణ కోసం కృషి చేయాలి అని గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జిఒ వ్యవస్థాపక కార్యదర్శి జెవి రత్నం పిలుపునిచ్చారు. గురువారం ఉదయం ఏలూరు జిల్లా శనివారపుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో హెచ్ ఎమ్ గారపాటి ప్రకాశరావు అధ్యక్షతన, ఎన్ జిసి ఆంధ్రప్రదేశ్ విభాగం జిల్లా సమన్వయ కర్త స్వర్ణ వెంకటేశ్వరరావు నేతృత్వంలో ప్రకృతి కార్యశాల నిర్వహించారు. ఇందు లో భాగంగా గ్రీన్ క్లైమేట్ రత్నం విద్యార్థులకూ, అధ్యాపకులకూ పశుపక్ష్యాదులు కోసం నీరు ఆహారం ఏర్పాటు కోసం ఫీల్డర్స్ తయారీ, పిచ్చుకల కోసం గూళ్ళు తయారీ మీద శిక్షణ ఇచ్చిన అనంతరం మాట్లాడారు. వేసవి తాపం పెరగడం తో ప్రభుత్వం చలివేంద్రాలు ఏర్పాటు చేస్తున్నది, మరి పశుపక్ష్యాదులు కోసం మనమే నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు. ఇందుకుగాను నేషనల్ గ్రీన్ కోర్ ఎపి విభాగం విద్యార్థులకు అవగాహన కల్పించడం జరుగుతోంది అన్నారు. వన్యప్రాణుల పరిరక్షణ మన బాధ్యత అని వేసవి లో పశుపక్ష్యాదులకు నీరు అందుబాటులో ఉంచాలి అని కోరారు. ఏ జీవికూడా అంతరించరాదని, అంతరిస్తే మానవాళి మీద దాని దుష్ప్రభావం పడుతుంది అన్నారు. మన ఇంటి పిచ్చుకలకు మనమే గూళ్ళు ఏర్పాటు చేసి కాపాడుకోవడం మన బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎపి ఎన్ జి సి జిల్లా సమన్వయ కర్త స్వర్ణ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రకృతి కార్యశాల లో ఆవశ్యకత వివరించారు. విద్యార్థులు ఈసంవత్సరం ఆరగించిన పండ్లు గింజలు విద్యా సంవత్సరం మొదలవ్వగానే తీసుకుని వచ్చి విద్యా సంస్థలో నాటి ప్రతి విద్యా సంస్థ ఒక నందనవనంగా తీర్చి దిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఫణీంద్ర పావని, ఎం . నాగలక్ష్మి, వేలుపుచర్ల ఉన్నత పాఠశాల హెచ్ ఎమ్ పి. వెంకటేశ్వరరావు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు బియ్యం పిండి తో ముగ్గులు వేసారు . ప్రధానంగా చీమలు, పిచ్చుకలు తదితర జీవులకు ఆహారంగా ఈ పిండి ఉపకరిస్తుంది అన్నారు



## ఘనంగా పూర్వపు ధర్మకర్త ఆనంద గజపతి రాజు వర్ధంతి

**సింహాచలం, మార్చి 26, జయ జయహే**

శ్రీ వరాహ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానం పూర్వపు అనువంశిక ధర్మకర్త, విద్యా ప్రదాత ఆనంద గజపతి రాజు 11వ వర్ధంతి కార్యక్రమం గురువారం సింహాచలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి జల్లేపల్లి వెంకట్రావు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. నివాళులర్పించిన అనంతరం ఈఓ మాట్లాడుతూ ఆనంద గజపతి రాజు సేవలను స్మరించుకున్నారు: రాచరిక వ్యవస్థలో జన్మించినప్పటికీ, సామాన్యుల సంక్షేమం కోసం సామ్యవాద భావజాలంతో పని చేసిన గొప్ప వ్యక్తి ఆనంద గజపతి రాజు గ ఉత్తరాంధ్రలో విద్యారంగ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు అజరామరమని, ఎందరో పేద విద్యార్థులకు ఆయన విద్యా ప్రదాతగా నిలిచారని కొనియాడారు. సింహాచలం దేవస్థాన పూర్వపు ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కల్పనకు ఆయన అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానానికి చెందిన పలువురు ఉన్నతాధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు: ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాంబాబు, సహాయ కార్యనిర్వహణాధికారి కె. తిరుమలేశ్వర రావు, రమణమూర్తి.ఏఈ గోవర్ధన్ పర్యవేక్షణ అధికారులు కంచి మూర్తి, సునీల్ కుమార్, రాజ్యలక్ష్మి, సత్యవాణి, జీవీఎస్కే ప్రసాద్, జోగారావు. ఆలయ సిబ్బంది ఈ నివాళి కార్యక్రమంలో పాల్గొని ఆయన సేవలను స్మరించుకున్నారు.

## పాల కల్తీపై స్వచ్ఛంద విచారణ

**మొదటి పేజీ తరువాయి...**

పరిహారం చెల్లించి ఉంటే ఆ వివరాలు కూడా పొందుపరచాలని ఎన్ హెచ్ ఆర్సీ ఆదేశించింది. తూర్పు గోదావరి జిల్లాలోని లాలాచెరువు, చౌడేశ్వరనగర్ స్వరూప్‌నగర్ ప్రాంతాల్లో, ఫిబ్రవరి మధ్య నుండి కల్తీ పాలు సేవించడం వల్ల 16 మంది మరణించినట్లు వచ్చిన మీడియా నివేదికను భారత జాతీయ మానవ హక్కుల కమిషన్ స్వచ్ఛందంగా విచారణకు స్వీకరించింది. ఇదే విధమైన లక్షణాలతో కనీసం నలుగురు వ్యక్తులు వైద్య చికిత్స పొందుతున్నట్లు కూడా వార్తలు వచ్చాయి. పాలలో ఇథిలీన్ గ్లైకాల్ అనే విష పదార్థం కలిసినట్లు, దీనివల్ల బాధితుల్లో మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ సంభవించినట్లు సమాచారం. ఈ కల్తీకి మూలంగా భావిస్తున్న ప్రదేశాన్ని నర్సాపురం గ్రామంలోని ఒక డెయిరీగా గుర్తించినట్టు తెలుస్తోంది. ఈ డెయిరీ ఆ ప్రాంతంలోని 100కి పైగా కుటుంబాలకు పాలను సరఫరా చేస్తోందని.. ఫిబ్రవరిలో స్థానికులు కడుపు నొప్పి, వాంతులు, మూత్రం రాకపోవడం, తీవ్రమైన మూత్రపిండాల వైఫల్యం వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలను ఎదుర్కొనడంతో కల్తీ పాల క్యూబ్ వెలుగులోకి వచ్చిందని కథనాలు వచ్చాయి. బాధితుల్లో ఎక్కువ మంది వృద్ధులు లేదా చిన్న పిల్లలు ఉన్నారని.. కల్తీ పాల వల్ల మరణాలు సంభవించినట్లు వచ్చిన వార్తా నివేదికలోని అంశాలు నిజమే అయితే, అవి బాధితుల మానవ హక్కుల ఉల్లంఘనకు సంబంధించిన తీవ్రమైన సమస్యలను లేవనెత్తుతున్నాయని కమిషన్ అభిప్రాయపడింది. అందువల్ల, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి , డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్‌కు నోటీసులు జారీ చేస్తూ, ఈ విషయంపై రెండు వారాల్లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని ఆదేశించింది. నివేదికలో బాధితుల ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి, దర్యాప్తు పురోగతి, అలాగే మృతుల కుటుంబ సభ్యులకు ఏదైనా పరిహారం చెల్లించి ఉంటే ఆ వివరాలు కూడా పొందుపరచాల్సి ఉంటుందని కమిషన్ పేర్కొంది.



## ఖేలో ఇండియా అథ్లెటిక్స్ పోటీలకు మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థిని ఎంపిక

**అరకులోయ: జయ జయహే.**

చత్తీస్ ఘడ్ రాష్ట్రంలో జగదల్ పూర్ లో ఈ నెల 27 నుండి 3/4/2026 వరకు జరగనున్న జాతీయ స్థాయి ఖేలో ఇండియా పోటీలకు అథ్లెటిక్స్ విభాగంలో అరకు వేలి మహిళా డిగ్రీ కళాశాల సెకండ్ ఇయర్ బి.కాం విద్యార్థిని టి జ్యోతిక ఎంపిక కాబడి పోటీలకు హాజరవుతున్నారని ప్రిన్సిపాల్ పట్టాసి చలపతి రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మన అరకులోయకు మంచి పేరు తేవాలని కోరుతూ విద్యార్థినికి ప్రయాణ ఖర్చు ను ప్రిన్సిపాల్ తన స్వంత నిధులను పట్టాసి ఫౌండేషన్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శశికుమార్. జ్యోతి అధ్యాపకులు. సుభాన్. స్వర్ణ లత .అజయపాల్. విద్యార్థినిలు తదితరులు పాల్గొని ఆశీర్వధించారు.

## దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి

**అల్లూరి జిల్లా బి. ఎస్ .పి .అధ్యక్షులు శెట్టి లక్ష్మీనారాయణ డిమాండ్**

**అరకులోయ: జయ జయహే.**



సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ల పై కేంద్ర ప్రభుత్వం రివ్యూ చేయాలని రాజ్యాంగం సవరణ చేపట్టాలని బహుజన్ సమాజ్ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షులు శెట్టి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. మతానికి రిజర్వేషన్లకు ఎలాంటి సంబంధం లేదని స్పష్టంగా పేర్కొన్నాలని ఆయన డిమాండ్ చేస్తారు. రిజర్వేషన్లు ఎందుకు వచ్చాయో గుర్తు చేసుకోవాలని శతాబ్దాలుగా దళితులు ఎదుర్కొంటున్న అంటరాని తనం సామాజిక వివక్ష ఆర్థిక విద్యా వెనుక బాటుతనం నుండి బయటపడేందుకు రాజ్యాంగం ప్రత్యేక హక్కుగా రిజర్వేషన్లు కల్పించింది. ఇవి మతానికి సంబంధించినవి కావు ఇవి సామాజిక న్యాయం సాధించడానికి తీసుకున్న చరిత్రక చర్యలుఅని పేర్కొన్నారు. మనదేశంలో అందరికీ మత స్వేచ్ఛ ఉంది ఈ వాక్యాలు సామాజిక అణచివేత ను నిర్లక్ష్యం చేయడమే కాకుండా కేంద్రంలోని బిజెపి సంఘ్ పరివర్ శక్తులు చేస్తున్న ఘర్ వాపాసి వంటి దాడులను ప్రోత్సహించేలా ఉన్నాయని ఆయన మంది పడ్డారు. 1950 నాటి ప్రెసిడెంట్షియల్ ఆర్డర్ ద్వారా కేవలం కొన్ని మతాలకె ఎస్సీ హోదాను పరిమితం చేయడం రాజ్యాంగం లోని ఆర్టికల్ 14 సమానత్వం ఆర్టికల్ 15 వివక్షని వారణ ఆర్టికల్17 అస్పృశ్యత నివారణకు విరుద్ధం అన్నారు. ఇది రాజ్యాంగం కల్పించిన మత స్వేచ్ఛను దెబ్బతీస్తుందన్నారు. సంఘ్ పరివార్ కుట్రలకు ఊతం ఇచ్చే విధంగా కోర్టు వాక్యాలు ఉన్నాయన్నారు. 1950 రెసిడెన్షియల్ ఆర్డర్ ను రద్దు చేయాలని. దళిత క్రీస్తువులకు కూడా ఎస్సీ హోదా ఇవ్వాలన్నారు.






## శిధిల అవస్థకు చేరుకున్న భవనంపై చర్యలు తీసుకోవాలి

**అరకులోయ: జయ జయహే.**

అరకు వేలి మండలం ప్రభుత్వ డిగ్రీ కళాశా భవనం శిధిలానికి చేరుకున్నదని విద్యార్థులు తెలిపారు. పాత డిగ్రీ కాలేజ్ కళాశాల భవనాన్ని నూతన భవనముగా సెంక్షన్ చేసి చర్యలు తీసుకొని చొరవ చూపాలని విద్యార్థులు విద్యార్థినిలు కోరారు. గత ఎన్నో ఏళ్లుగా విద్యాబోధన ఈ పాత బిల్డింగ్ లోనే లెక్చరర్లు చదువు చెప్పేవారని తీవ్ర ఇబ్బంది పడుతున్నామని వర్షాకాలంలో అయితే బిల్డింగ్ మొత్తం పెచ్చులు పెచ్చులుగా ఊడి కిందకి పడిపోతుందని .పెచ్చులు పడడం వల్ల ఇద్దరు ముగ్గురికి గాయాలు కూడా అయ్యాయని విద్యార్థులు వాపోయారు . శిథిలావస్తానికి చేరుకున్న డిగ్రీ కళాశాల భవనంలో ప్రమాదం పొంచి ఉందని. భవనంలో ప్రిన్సిపాల్ లెక్చరర్లు విద్యాబోధన చెప్పడానికి కూడా తీవ్ర ఇబ్బంది పడుతున్నారని. ఈ డిగ్రీ కాలేజ్ భవనం బాగోలేనందున . గర్ల్స్ అరకు వేలి ప్రభుత్వ డిగ్రీ ఉమెన్ కాలేజీలో మూడు కిలోమీటర్ల దూరం కాలినడకతో నడుచుకుని విద్యార్థులు విద్యా బోధనకు రాకపోకలు సాగిస్తున్నారు. అనేకమార్లు అధికారులను ఆశ్రయించుకున్న విన్నవించుకున్న నిర్లక్ష్యం చేస్తున్నారని విద్యార్థులు ఆరోపించారు. శిధిలానికి చేరుకున్న భవనముకు నూతన భవనముగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.



## నేడు తీవ్ర వడగాల్పులు

**రాష్ట్రంలో అత్యధిక ఉష్ణోగ్రతలు**

**విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరిక**

**(అమరావతి - జయజయహే)**

దేశ వ్యాప్తంగా ఎండలు దంచి కొడుతున్నాయి. పలు రాష్ట్రాలలో 40 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. ఇక, రాష్ట్రంలోనూ రోజు రోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ పోతున్నాయి. మధ్యాహ్నం వేళల్లో వడగాడ్పులు వీస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ప్రజలకు హెచ్చరికలు జారీ చేసింది. రాష్ట్రంలో రెండు రోజుల పాటు వడగాడ్పులు వీస్తాయని తెలిపింది. శుక్రవారం పార్వతీపురం మన్యం జిల్లా గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాలు, పోలవరం జిల్లా చింతూరు.. కూనవరం, రామచంద్రాపురం, కాకినాడ జిల్లా జగ్గంపేట, తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ, ఎన్టీఆర్ జిల్లా జీ.కొండూరు, ఇబ్రహీంపట్నం మండలాల్లో తీవ్ర వడగాల్పులు (09) ప్రభావం చూపే అవకాశం ఉందని విపత్తుల నిర్వహణ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. శుక్రవారం విజయనగరం జిల్లాలో 4 మండలాలు, పార్వతీపురం మన్యం జిల్లాలో 3 మండలాలు, పోలవరం జిల్లాలోని 3 మండలాలు, కాకినాడ జిల్లాలో ఒక మండలం, తూర్పుగోదావరిలో 2 మండలాలు, ఏలూరులో 4 మండలాలు, కృష్ణాలో 2 మండలాలు, ఎన్టీఆర్‌లో 7 మండలాలు, గుంటూరులో ఒక మండలం, పల్నాడు జిల్లాలోని 5 మండలాల్లో వడగాడ్పుల ప్రభావం ఉంటుందని వెల్లడించారు. శనివారం 90 మండలాల్లో వడగాడ్పులు వీచే అవకాశం ఉందన్నారు. నేడు కడప జిల్లాలోని కమలాపురంలో 40.7 డిగ్రీలు.. అనంతపురం జిల్లాలోని తెరన్నపల్లిలో 40.6 డిగ్రీలు, కృష్ణా జిల్లాలోని పెద్దపారుపూడిలో 40.5 డిగ్రీలు, నంద్యాల జిల్లాలోని కొత్తపల్లెలో 40.4 డిగ్రీలు, కర్నూలు జిల్లాలోని బస్తిపాడులో 40.3 డిగ్రీల చొప్పున అధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు వెల్లడించారు. ప్రజలు ఎండదెబ్బ తగలకుండా టోపీ, గొడుగు, టవల్, కాటన్ దుస్తులు ఉపయోగించాలని సూచించారు. వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు తగిన జాగ్రత్తలు తీసుకుని అప్రమత్తంగా ఉండాలన్నారు. చెవుల్లోకి వేడి గాలి వెళ్లకుండా జాగ్రత్త పడాలని హెచ్చరించారు.

# రైతన్నల సంక్షేమమే లక్ష్యమన్న మంత్రి అచ్చెన్నాయుడు

**సీఎం ఛాంబర్‌లో అచ్చెన్న పుట్టినరోజు వేడుకలు**

**సీఎం ఆశీస్సులు నాకు బాధ్యతను పెంచాయన్న మంత్రి అచ్చెన్న**


**అమరావతి, మార్చి 26, జయ జయహే**





వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పుట్టినరోజు సందర్భంగా అమరావతిలోని సచివాలయంలో సీఎం ఛాంబర్‌లో మంత్రుల సమక్షంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వయంగా కేక్ కట్ చేయించి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యువనేత, మంత్రి నారా లోకేష్ సమక్షంలో క్యాబినెట్ మంత్రులంతా కలిసి కేక్ కట్ చేసి మంత్రి అచ్చెన్నాయుడికి తినిపిస్తూ అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి అచ్చెన్నాయుడు చేసిన కృషిని ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. సుదీర్ఘకాలంగా ఎమ్మెల్యేగా ప్రజల అభ్యున్నతికై నిత్యం ఆలోచిస్తూ, మంత్రిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ ఆయా శాఖల అభివృద్ధికి పాటుపడి రాష్ట్ర పురోగతికి బాటలు వేసిన నాయకుడిగా ఆయనను అభినందించారు. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ, రాష్ట్ర క్యాబినెట్ సమావేశం అనంతరం ముఖ్యమంత్రి, మంత్రి లోకేష్ సమక్షంలో తన జన్మదిన వేడుకలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి తనపై ప్రత్యేక వాత్సల్యంతో స్వయంగా కేక్ కట్ చేయించి ఆశీర్వదించడం గర్వకారణమని పేర్కొన్నారు. అందరి ఆత్మీయత, ఆశీస్సులు తనకు మరింత ఉత్సాహాన్ని ఇస్తున్నాయని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, రైతన్నల సంక్షేమం కోసం మరింత అంకితభావంతో పనిచేస్తానని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు

For a pure tomorrow.. జయహో



## శ్రీరామ నవమి శుభాకాంక్షలతో


పల్లవి:
రమణీయం, ఓ రామా, నీ రూపం కడు రమణీయం,
కమనీయం, ఓ రామా, నీ చరితం కడు కమనీయం,
ఆదర్శనీయం, ఓ రామా, నీ జీవనం కడు ఆదర్శనీయం,
స్మరణీయం, ఓ రామా, పవిత్ర నీ నామం కడు స్మరణీయం.

చరణం1:
ఓ అనంతగుణుడా, పాపములను దూరం చేసే జాడా
ఓ అయోధ్యవాసా, ఆయురారోగ్యాలను ప్రసాదించేవాడా
ఓ కోసలేంద్రా, మా కోర్కెలను తప్పక తీర్చే దేవుడా
ఓ జగదానంద కారకా, నిత్యానందాన్ని అనుగ్రహించేవాడా

పల్లవి:
రమణీయం, ఓ రామా, నీ రూపం కడు రమణీయం,
కమనీయం, ఓ రామా, నీ చరితం కడు కమనీయం,
ఆదర్శనీయం, ఓ రామా, నీ జీవనం కడు ఆదర్శనీయం,
స్మరణీయం, ఓ రామా, పవిత్ర నీ నామం కడు స్మరణీయం.

చరణం2:
రఘుపతీ, రమించు మా మనసులను మంచి ఆలోచనలతో
కౌసల్య పుత్రా, కలిగించు మా జీవితాల నిండా ఐశ్వర్యాలతో
జానకీ వల్లభా, వరమివ్వు మా అజ్ఞానాన్ని ప్రాలదోలే జ్ఞానంతో
దాశరథీ, దయచేయు మా జీవితాలను నింపగా శాంతితో

పల్లవి:
రమణీయం, ఓ రామా, నీ రూపం కడు రమణీయం,
కమనీయం, ఓ రామా, నీ చరితం కడు కమనీయం,
ఆదర్శనీయం, ఓ రామా, నీ జీవనం కడు ఆదర్శనీయం,
స్మరణీయం, ఓ రామా, పవిత్ర నీ నామం కడు స్మరణీయం.



ప్రొఫెసర్
విశ్వేశ్వర రావు
చెనమల్లు

# శ్రీ సీతారామ కల్యాణం

(సి.హెచ్.ప్రతాప్)

**సీతారామ కల్యాణం భారతీయ సనాతన ధర్మంలో అత్యంత పవిత్రమైన వేడుక. లోక కల్యాణం కోసం శ్రీమహావిష్ణువు రామావతారమెత్తి జనక రాజనందిని సీతమ్మను వివాహమాడిన ఈ ఘట్టం కేవలం ఒక వివాహ తంతు మాత్రమే కాదు. ఇది ధర్మానికి అధర్మానికి మధ్య జరిగిన పోరాటంలో ధర్మ విజయానికి నాంది. ప్రతి ఏటా చైత్ర శుద్ధ నవమి నాడు శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సీతారామ కల్యాణోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతాయి. రాముడు పుట్టిన తిథి నాడు కల్యాణం జరపడం వెనుక లోతైన ఆధ్యాత్మిక రహస్యం దాగి ఉంది. సాక్షాత్తు పరమాత్మ అయిన రాముడు ప్రకృతి స్వరూపిణి అయిన సీతమ్మను చేరడమే ఈ కల్యాణం అసలు ఉద్దేశం. జీవాత్మ పరమాత్మలో లీనం కావడాన్నే ఈ దివ్య వివాహం సూచిస్తుంది. వాల్మీకి రామాయణం ప్రకారం ఫాల్గుణ మాసంలో ఉత్తర ఫల్గుణి నక్షత్రంలో వీరి వివాహం జరిగినప్పటికీ భక్తులు మాత్రం తమ ఆరాధ్య దైవమైన రాముడి జన్మదినం నాడే ఈ ఉత్సవాన్ని నిర్వహించడం ఆనవాయితీగా మార్చుకున్నారు.**



జనక మహారాజు తన కుమార్తె సీతకు తగిన వరుడిని ఎంపిక చేసే క్రమంలో శివ ధనుర్భంగం అనే కఠినమైన షరతును విధించారు. అనేకమంది వీరులు విఫలమైన చోట విశ్వామిత్ర మహర్షి ఆజ్ఞతో శ్రీరామచంద్రుడు ఆ శివ ధనస్సును ఎక్కుపెట్టి విరిచారు. ఈ అద్భుత ఘట్టం సీతారాముల వివాహానికి బాటలు వేసింది. అయోధ్య నుండి దశరథ మహారాజు తన పరివారంతో తరలిరాగా మిథిలా నగరంలో ఈ వివాహం అత్యంత వైభవంగా జరిగింది. కేవలం రాముడు సీత మాత్రమే కాకుండా లక్ష్మణుడు ఊర్మిళను భరతుడు మాండవిని శత్రుఘ్నుడు శ్రుతకీర్తిని అదే సమయంలో వివాహం చేసుకున్నారు. ఈ చతుర్విధ కల్యాణం లోకానికి ఆదర్శంగా నిలిచింది. ధర్మం కోసం నిలబడే వ్యక్తికి దైవం తోడుగా ఉంటుందని ఈ ఘట్టం నిరూపిస్తుంది.

తెలుగు రాష్ట్రాల్లో భద్రాచలం క్షేత్రం సీతారామ కల్యాణానికి ప్రసిద్ధి చెందింది. దీనిని దక్షిణ అయోధ్యగా భక్తులు కొలుస్తారు. పదిహేడవ శతాబ్దంలో కంచెర్ల గోపన్న అనే భక్త రామదాసు భద్రాచల రామాలయాన్ని నిర్మించి ఈ కల్యాణ సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. నాటి నుండి నేటి వరకు ప్రతి ఏటా ప్రభుత్వం తరపున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు సమర్పించడం ఒక విలక్షణమైన ఆచారం. భద్రాద్రిలో జరిగే ఈ వేడుకను చూడటానికి లక్షలాది మంది భక్తులు గోదావరి తీరానికి తరలివస్తారు. ముఖ్యంగా భక్తులు తమ గోటితో ఒలిచిన బియ్యాన్ని తలంబ్రాలుగా ఉపయోగించే సంప్రదాయం ఇక్కడ కనిపిస్తుంది. దీనినే 'గోటి తలంబ్రాలు' అని పిలుస్తారు. రామదాసు కీర్తనల మధ్య జరిగే ఈ ఉత్సవం భక్తి పారవశ్యాన్ని కలిగిస్తుంది.


కల్యాణ క్రతువులో అనేక విశిష్టమైన ఘట్టాలు ఉంటాయి. ముందుగా ఎదురుకోలు ఉత్సవంతో వధూవరుల వైపు వారు ఒకరినొకరు పొగుడుకుంటూ సాగే సంవాదం ఎంతో ఆహ్లాదకరంగా ఉంటుంది. విశ్వక్సేన పూజతో ప్రారంభించి పుణ్యాహవాచనం రక్షాబంధనం నిర్వహిస్తారు. వధూవరుల వంశ గోత్రాలను పఠించే ప్రవర ఘట్టం ఈ వివాహంలో అత్యంత కీలకమైనది. రాముడు వశిష్ట గోత్రానికి చెందినవాడిగా సీతమ్మ గౌతమస గోత్రానికి చెందిన దానిగా అర్చకులు సకల దేవతల సాక్షిగా ప్రకటిస్తారు. జీలకర్ర బెల్లం ధారణ మాంగళ్య ధారణ ఘట్టాలు భక్తులకు కనువిందు చేస్తాయి. మూడు ముళ్ళ బంధం కర్మ జ్ఞాన భక్తి మార్గాలకు సంకేతమని వేద పండితులు వివరిస్తారు.

సీతారాముల దాంపత్యం ఆదర్శవంతమైన మానవ జీవనానికి ఒక మార్గదర్శకం. కష్టసుఖాలలో ఒకరికొకరు తోడుగా నిలబడాలని త్యాగం అనురాగం బంధానికి పునాదులని వీరి వివాహ గాథ లోకానికి చాటి చెబుతుంది. ఈ కల్యాణాన్ని భక్తితో వీక్షించడం వల్ల కుటుంబంలో శాంతి సౌభాగ్యాలు లభిస్తాయని దాంపత్య దోషాలు తొలగిపోతాయని భక్తుల దృఢ విశ్వాసం. సమాజంలో శాంతి నెలకొనాలని లోకమంతా సుభిక్షంగా ఉండాలని కోరుకుంటూ ప్రతి గ్రామంలో భక్తులు ఈ ఉత్సవాన్ని పండుగలా జరుపుకుంటారు. రామ నామం పాపాలను హరిస్తుంది. రామాయణంలోని ఈ ఘట్టం మానవ జాతికి ధర్మం పట్ల నిబద్ధతను నేర్పుతుంది. అందుకే ప్రతి ఇంటా ప్రతి వీధిలో పందిళ్ళు వేసి సీతారాముల కల్యాణాన్ని జరిపించి పానకం వడపప్పు ప్రసాదాలు పంచుకుంటారు. ఈ పవిత్ర వేడుక ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపడమే కాకుండా మన సాంస్కృతిక వారసత్వాన్ని తరతరాలకు అందిస్తూ ధర్మ రక్షణకు ప్రాతిపదికగా నిలుస్తుంది. భక్తులు సీతారామ కల్యాణాన్ని కేవలం ఒక వేడుకగా కాక ఒక గొప్ప ఆధ్యాత్మిక అనుభూతిగా భావిస్తారు


# నైతిక నాయకత్వానికి ప్రతీక శ్రీరామచంద్రుడు

(సి.హెచ్.ప్రతాప్)

**భారతీయ ఆధ్యాత్మిక సంప్రదాయంలో శ్రీరాముడు కేవలం ఒక ఇతిహాస పురుషుడు మాత్రమే కాదు; ధర్మానికి ప్రతిరూపం, ఆదర్శ నాయకత్వానికి నిలువెత్తు నిదర్శనం. ఆయన జీవితం మనకు వ్యక్తిగత సుఖాలకంటే సామాజిక బాధ్యతలు, రాజధర్మం ఎంత ప్రాముఖ్యమో తెలియజేస్తుంది.**



అయోధ్య సింహాసనం తనకే సముచితం అని తెలిసినా, తండ్రి మాట నిలబెట్టడానికి రాజ్యాన్ని వదిలి అరణ్యవాసాన్ని స్వీకరించడం ఆయన వ్యక్తిత్వంలోని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తుంది. సాధారణంగా అధికారాన్ని పొందడానికి పోరాడే నాయకుల మధ్య, అధికారాన్ని త్యజించడం ద్వారా ధర్మాన్ని కాపాడటం శ్రీరాముని ప్రత్యేకత. ఇది కేవలం విధేయత కాదు; రాజధర్మం పట్ల ఉన్న అవిశ్రాంత నిబద్ధత.



అరణ్యవాసంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నప్పటికీ, ఆయన తన ధర్మపథాన్ని విడిచిపెట్టలేదు. సీతాపహరణం తర్వాత కూడా, వ్యక్తిగత బాధను పక్కనపెట్టి, సమాజంలో న్యాయం నిలబెట్టడానికి రాక్షసాధిపతి రావణునిపై యుద్ధం చేయడం ద్వారా ధర్మ విజయం సాధించారు. ఈ సందర్భంలో ఆయన చూపిన ధైర్యం, ధర్మపరమైన నిశ్చయం నాయకత్వానికి ఆదర్శం.

అయితే శ్రీరాముని నాయకత్వంలో అత్యంత చర్చనీయాంశమైన అంశం సీతమ్మను వనవాసానికి పంపిన నిర్ణయం. ఈ నిర్ణయం వ్యక్తిగతంగా బాధాకరమైనదైనా, ప్రజల నమ్మకాన్ని నిలబెట్టడం కోసం తీసుకున్నది. ఒక రాజుగా ప్రజాభిప్రాయాన్ని గౌరవించడం ఆయనకు అత్యంత ముఖ్యం. ఇది నాయకత్వంలో ఉన్న బాధ్యతలను, వ్యక్తిగత భావోద్వేగాలపై సామాజిక ధర్మాన్ని ప్రాధాన్యంగా చూసే ధోరణిని స్పష్టంగా చూపిస్తుంది.

"రామ రాజ్యం" అనే భావన కూడా ఈ నేపథ్యానికే ప్రతీక. ప్రజల సంక్షేమం, న్యాయం, సమానత్వం, భద్రత---ఇవన్నీ కలగలిపిన పాలన వ్యవస్థగా ఇది నిలిచింది. ప్రజలు భయమూ లేకుండా, అన్యాయం లేకుండా జీవించే పరిస్థితి సృష్టించడం ప్రతి నాయకుడి లక్ష్యం కావాలని శ్రీరాముని పాలన సూచిస్తుంది.

నేటి కాలంలో నాయకత్వం అనేది ఎక్కువగా అధికార కాంక్షతో, వ్యక్తిగత ప్రయోజనాలతో ముడిపడి కనిపిస్తుంది. అలాంటి సందర్భంలో శ్రీరాముని జీవితం మనకు ఒక దిశానిర్దేశం. అధికారాన్ని పొందడం కన్నా, దాన్ని ధర్మబద్ధంగా వినియోగించడం ముఖ్యమని ఆయన చూపించారు. వ్యక్తిగత సుఖాలను త్యజించి, సమాజ శ్రేయస్సు కోసం పనిచేయడం నిజమైన నాయకుడి లక్షణం అని ఆయన జీవితం బోధిస్తుంది.

శ్రీరాముడు చూపించిన ఈ ధర్మమార్గం నేటి సమాజానికి కూడా అత్యంత అవసరం. నాయకులు మాత్రమే కాకుండా ప్రతి వ్యక్తి తన బాధ్యతలను గుర్తించి, సమాజ హితాన్ని ముందుకు పెట్టినప్పుడు మాత్రమే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.



## అమ్మా... నీడలోనే నా జీవితం

అమ్మా...
నీ ఒడిలో మొదలైన నా జీవగానం
నీ చూపులో కనిపించిన దైవస్వరూపం
నీవు పలికిన ప్రతి మాటలో మంత్రసారం
నా మార్గమంతా వెలిగించే జ్యోతియవు


నీ ముద్దులో మమత మాత్రమే కాదు
మానవత్వపు మూలాలు నాటిన శక్తి ఉంది
నీ నిశ్శబ్దంలోనూ ప్రేమ పలుకుతుంటే
నా హృదయం నీకే శరణాగతమవుతుంది

ఆప్యాయత నీ స్వభావం ఆదరణ నీ శ్వాస
అలసిన వేళలో ఆశ్రయం నీ ఒడే
నా బాధను నీలో దాచుకొని నవ్విస్తావు
నా సంతోషంలో నీవే పండుగవై నిలుస్తావు

మాతృభక్తి అంటే నిన్ను స్మరించుటే కాదు
నీ విలువలను జీవించుటే నిజమైన ఆరాధన
నీ అడుగుజాడలలో నడవడం నా గౌరవం
నీ ఆశీస్సులే నా జీవితానికి ఆభరణం

పెరుగులా చల్లదనం నీ మాటలలో నిండె
తేనెలా మాధుర్యం నీ హృదయంలో విరిసె
కన్నీటి వేళలో కడుగులై నిలిచే నీ ప్రేమ
కల్పవృక్షమై నా కోరికలన్నీ నెరవేర్చె

అమ్మా...
నీకు ఏమిచ్చి ఋణం తీర్చగలను నేనింక?
నా ప్రతి ఊపిరిని నీకే సమర్పిస్తాను
నీ నీడలోనే నా జీవితం పరిపూర్ణం
నీ ప్రేమలోనే నా ప్రపంచం సంపూర్ణం



డాక్టర్ విశ్వేశ్వరరావు కొణపల

## ఏప్రిల్1 నాటికి సర్వే పనులు ప్రారంబించక పోతే

# 2న కలెక్టర్ ఆఫీసు వద్ద ఆందోళన

**మాడుగుల మార్చి 26 జయ జయహే**




ఎప్రిల్ 1 వ తేదీ నాటికి సర్వే పనులు ప్రారం బించక పోతే 2 న కలెక్టర్ వద్ద ఆందోళన చేస్తామని అడ్డుకొండ చుట్టు ఉన్న గిరిజనులు పేదలు స్పష్టం చేశారు. సాగులో ఉన్న బంజరు భూములకు తక్షణమే పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తు గురువారం తహశీల్దార్ కార్యాలయం ఎదుట వంద లాది మంది గిరిజన లబ్ది దారులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు.వీరికి మద్దతు తెలిపిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రదాన కార్యదర్శి డి వెంకన్న, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి ఇరట నరసింహమూర్తి, వ్యవసాయ కార్మికసంఘం గిరిజన సంఘాల నాయకులు కె భావాని, బి టి దొర తదితరులు మాట్లాడుతూ.. ఉరలోవ కొండ, నాగుళ్ళకొండ, కోప్పు కొండమ్మ , అడ్డుకొండ ల చుట్టూ గతంలో పట్టాలు ఇచ్చిన వారి అందరికీ వెబ్ లెండ్ లో నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అడ్డ కొండ చుట్టు ఉన్న కామకూటం,కోండవీది, లోవక్రిష్ణపురం, ఎల్.కె. గదబురు గ్రామాల గిరిజనులు సాగులో ఉన్న వారి అందరిని గుర్తించి పట్టాలు ఇవ్వాలని గత సంవత్సరం సెప్టెంబరు నెలలో సిసీఎల్ఎ జిల్లా కలెక్టర్ అదేశాలు ఇవ్వడం జరిందన్నారు. దింతో మాడుగుల రెవెన్యూ అధికారులు ఉరలోవ కొండ, నాగుళ్ళకొండ, కోప్పు కొండమ్మ.కోండ లో కోంత మేరకు సర్వేలు పనులు నిర్వహించిన అడ్డు కొండ చుట్టు పక్కల గ్రామాల పేదలు సాగులో ఉన్న వారికి కనీసం సర్వేచేయ లేదన్నారు. దీని వలన వందలాది మంది గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.కూటమి ప్రభుత్వ వచ్చిన తరువాత పేదలు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోగా భూ బ్యాంక్ పేరు చెప్పి ఉన్న భూము ఎలా లాక్కోవాలని చూస్తుందని మండిపడ్డారు. తరతరాలుగా సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వక పోవడంతో ప్రభుత్వ నుండి వచ్చే సంక్షేమ పథకాలు స్కీములు పియం కీషాన్ రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు అమలు కావడం లెదన్నారు. ఆదివాసిల పట్ల ప్రభుత్వ పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని అగ్రహాశీ వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు ఆదేశాలు పట్టించుకోని అదికారులపై చర్యలు తీసు కోవాలని డిమాండ్ చేసారు అనంతరం తహశీల్దార్ కు వినతిపత్రం సమర్పించారు. తహశీల్దార్ రమాదేవి మాట్లాడుతూ ఇప్పటికే మూడు కొండలు సర్వే పనులు పూర్తి చేసామని రిసర్వేలు జరుగుతున్నందున సర్వేయర్లు కొరత ఉందని ఎప్రిల్ 15 నుండి అడ్డ కొండ చుట్టూ పేదలు సాగులో ఉన్న భూములు అన్ని సర్వే పూర్తి చేసి అసైన్డ్ రికార్డు తయారు చేసి ఉన్నతాధి కారులకు పట్టాలు ఇవ్వాలని కోరుతామని తెలిపారు. ఈకార్యక్రమంలో బూరుగు పోతురాజు,. సోమల రాజారావు, పాడి చిన్నారి, నందిల రాజులమ్మ,సోముల వరలక్మి, సోముల కోండమ్మ, కోట అప్పారావు తదితరులు పాల్గొన్నారు



## గ్రామీణ ప్రాంత ప్రజలకు గ్యాస్ ఇక్కట్లు

### గ్యాస్ ఆఫీసుల వద్ద భారీ క్యూ లైన్లు

**టెక్కలి మార్చి 26 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లాలోని టెక్కలి నియోజకవర్గం పరిధిలో గ్రామీణ ప్రాంత గ్యాస్ విని యోగదారులు భారీ ఇక్కట్లు పడాల్సిన పరిస్థితులు ఉన్నాయి, క్రమం తప్పకుండా వాకిలి వద్ద కు వచ్చి గ్యాస్ ఆఫీస్ నుంచి తమకు సరఫరా జరిగేదని నేడు ఎక్కడో జరుగుతున్న యుద్దాల వల్ల గ్యాస్ తో పాటు అన్ని ఇబ్బందులకు గురి అవుతున్నట్లు మహిళలు వాపోతున్నారు. గ్యాస్ కోసం గంటల తరబడి గ్యాస్ ఏజెన్సీల వద్ద ఖాళీ సిలిండర్లతో ఎండలో భారీ లైన్లలో నిల్చోని గ్యాస్ పోరాటం చేస్తున్నామని, గ్యాస్ తో ఇంటిలో వంటలకు అలవాటు పడ్డామని నేడు గ్యాస్ లభించక నానా ఇక్కట్లు పడుతున్నామని సంబంధిత అధికారులు స్పందించి గ్రామీణ ప్రాంతంలోని గ్రామాల గ్యాస్ అవసరాలు తీర్చాలని పలువురు కోరుతున్నారు.




## మూలపేట పోర్ట్‌కు పోదాం పదండి

### తెదేపా తప్పుడు ప్రచారాలను తిప్పికొడదాం

### టెక్కలి నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్

**టెక్కలి మార్చి 26 జయ జయహే**

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాలి మండలం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ కు ప్రజలు భారీగా పాల్గొని కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టి ప్రజా డిమాండ్లను వినిపిద్దామని టెక్కలి నియోజకవర్గం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త పేరాడ తిలక్ పిలుపు నిచ్చారు . ప్రజా ఉద్యమంగా మూలపేట పోర్ట్ సందర్శన ఈనెల 30 సోమవారం జరగనుందని సత్వరమే పూర్తి చేసేందుకు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆశయం నెరవేరేలా మనమంతా ఒత్తిడి చేయాలని డిమాండ్ చేయాలని తిలక్ స్పష్టం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్ట్ నిర్మాణంలో కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చం నాయుడు తమ కమిషన్ల కోసం పోర్టు నిర్మాణం త్వరితగతిన పనులు జరగకుండా అడ్డుపడుతున్నారని తిలక్ ఆరోపించారు, సకాలంలో పోర్ట్ నిర్మాణాలు పూర్తి అయ్యేందుకు వైఎస్ఆర్సిపి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు, ఈనెల 30న నౌపడ మూడు రోడ్ల జంక్షన్ వద్ద భారీ బహిరంగ సభ జరుగుతుందని ప్రతి ఒక్కరు ఈ సభకు వచ్చి మన డిమాండ్లను ప్రభుత్వానికి తెలియజేసేలాఈ బహిరంగ సభను విజయవంతం చేయాలని టెక్కలి నియోజకవర్గం పరిశీలకులు చల్ల రవికుమార్ తెలియజేశారు, పోర్టుకు పోదాం పదండి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వైఎస్ఆర్సిపి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు ఎంపీపీ నడుపూరు శ్రీరామ్ మూర్తి, వైఎస్ఆర్సిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కురమాన బాలకృష్ణారావు, సర్పంచులు, ఎంపిటీసీలు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## చోడవరంలో శ్రీరామనవమి వేడుకలు

**చోడవరం మార్చి 26 జయ జయహే**

చోడవరం మండలంలో శ్రీరామనవమి వేడుకలు నిర్వహించేందుకు పలుచోట్ల ఆలయ కమిటీలు ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా చోడవరం ఎడ్ల వీధిలో గల కోదండ రామ ఆలయంలో కూడా ఈనెల 27 నుంచి నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఆలయం వద్ద రాటవేశారు. ఈ సందర్భంగా స్వామివారి కళ్యాణ మహోత్సవం కూడా నిర్వహిస్తున్నారు తెలిపారు. ఈనెల 27వ తేదీ మధ్యాహ్నం ఆలయం వద్ద భారీ అన్న సమారాధన, సాయంత్రం స్వామివారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అలాగే పట్టణ పరిధిలో గల రామాలయాల్లోనూ ఆంజనేయస్వామి ఆలయాల్లోనూ శ్రీరామనవమి ఉత్సవాల నిర్వహిస్తున్నారు. మండలంలోని లక్కవరం గవరవరం లక్ష్మీపురం గౌరీపట్నం రాయిపురాజిపేట గంధవరం తదితర ప్రాంతాల్లో కూడా రామాలయాల్లో శ్రీరామనవమి వేడుకలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ వనిత క్లబ్ ఆధ్వర్యంలో చోడవరం లక్ష్మమ్మ గుడి వద్ద గల రామాలయంలో భక్తులకు వడపప్పు, పానకం, ఆర్టీసీ కాంప్లెక్స్ వద్ద మెయిన్ రోడ్ లో పానీయాలు అందిస్తున్నట్టు వాసవి క్లబ్ తెలిపింది.



## నిడదవోలులో ఫుడ్ సేఫ్టీ అధికారుల ఆకస్మిక తనిఖీలు

**నిడదవోలు, జయజయహే ప్రతినిధి:**

నిడదవోలు పట్టణంలో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు చేపట్టారు. ఈ దాడులు రాత్రి వరకు కొనసాగనున్నట్లు అధికారులు తెలిపారు. స్థానిక గణపతి సెంటర్‌లో ఉన్న శ్రీ వెంకటేశ్వర రెస్టారెంట్ (పురుషోత్తం హోటల్)లో ప్రత్యేకంగా తనిఖీలు నిర్వహించారు. ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ సుప్రియ ఆధ్వర్యంలో ఈ తనిఖీలు కొనసాగుతున్నాయి. తనిఖీలలో భాగంగా పలు రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లు, బేకరీలు, స్వీట్ షాపుల్లో ఆహార పదార్థాల తయారీ విధానం, వాడుతున్న నూనెలు, నిల్వ పరిస్థితులు, పరిసరాల పరిశుభ్రతపై అధికారులు సవివరంగా పరిశీలిస్తున్నారు. అనుమానాస్పదంగా కనిపించిన ఆహార పదార్థాల నుంచి శాంపిల్స్ సేకరించారు. ఈ ఆకస్మిక తనిఖీల నేపథ్యంలో నిడదవోలులో సగానికి పైగా హోటళ్లు, రెస్టారెంట్లు, కర్రీ పాయింట్లు, బేకరీలు, స్వీట్ షాపులు యాజమాన్యాలు తాత్కాలికంగా మూసివేశాయి. ప్రజల ఆరోగ్యంపై నిర్లక్ష్యం ప్రదర్శించిన వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఫుడ్ సేఫ్టీ ఇన్స్పెక్టర్ సుప్రియ హెచ్చరించారు. ఆహార పదార్థాల్లో కల్తీలు లేదా నాణ్యత లోపాలు గుర్తించిన పక్షంలో చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.



## మాడుగులలో శ్రీరామనవమి ఉత్సవాలు

**మాడుగుల మార్చి 26 జయ జయహే**

ప్రతి ఏడాది వలె ఈ ఏడాది కూడా మాడుగుల మండలంలో శ్రీరామనవమి ఉత్సవాలు నిర్వహించేందుకు రామాలయాల్లో ఆంజనేయస్వామి ఆలయాల్లో ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా మాడుగుల కొబ్బరి తోట వీధిలో పెంచేసి ఉన్న పురాతన శ్రీ సీతారామ స్వామి వారి ఆలయంలో ఈనెల 27 నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు రామనవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. దాంట్లో భాగంగా ఈనెల 29న స్వామివారి కల్యాణ మహోత్సవము ఏప్రిల్ 3న పుష్పాంజల సేవ నిర్వహిస్తున్నారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో ఆలయ ఉత్సవ కమిటీ ఈ కార్యక్రమాలను చేపడుతుంది. ఇప్పటికే ఈనెల 25న ముహూర్తపురాట కూడా వేసి ఏర్పాట్లు ప్రారంభించారు.ఈ ఆలయానికి కూడా భూ వసతి ఉన్నప్పటికీ ఆదాయం లేక భక్తుల ఆదర అభిమానులపై ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అలాగే గవరవిధిలో గల వైభోగ సీతారామ ఆలయంలో కూడా ఈనెల 27 నుంచి శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. అదే రోజు సాయంత్రం అక్కడ స్వామివారి కల్యాణమోత్సవాన్ని కూడా చేపడుతున్నారు. నువ్వే కాకుండా పలు ఆంజనేయస్వామి ఆలయాల్లో కూడా శ్రీరామ నవమి ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. మండలంలో గల కేజే పురం, యం కోడూరు, ఎం కోటపాడు, వీరవిల్లి, జంపిన, కింతలి, ఓమ్మలి, గాదిరాయి, సత్యవరం తదితర గ్రామాల్లో కూడా రామాలయాల్లో శ్రీరామ రామ ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాటు చేశారు.

## ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ సాగిస్తున్న

# దురాక్రమణ యుద్ధాన్ని వ్యతిరేకించండి

**చోడవరం మార్చి 26 జయ జయహే**




ఆయిల్ కోసం ఇరాన్ పై అమెరికా,ఇజ్రాయిల్ సాగిస్తున్న దురాక్రమణ యుద్ధాన్ని ఆపాలని, ప్రపంచ శాంతి వర్ధిల్లాలని నినదిస్తూ చోడవరంలో రైతుకూలీ సంఘం, ఏఐఎఫ్టీయూ న్యూ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నిరసన ప్రదర్శన చేపట్టారు. ఈ సందర్భంగా రైతుకూలీ సంఘం జిల్లా కార్యదర్శి కోన మోహన్ మాట్లాడుతూ అమెరికా ఒక పెద్దన్నగా వ్యవహరిస్తూ తన మాట వినని దేశాలపై దురాక్రమణ యుద్ధాలు సాగిస్తూ అనేకమంది పసిపిల్లలను,మహిళలను చంపుతుందని, ఈ మధ్యనే వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మధురో అతని భార్యను కూడా కిడ్నాప్ చేశారని ఇవి అత్యంత హేయమైన సహించరాని చర్యలన్నారు. గతంలో ఇరాక్ లో సద్దాం హుస్సేన్ ను, లిబియా లో గడాఫీని ఇలా లెక్కలేన్ని దేశాలపై యుద్ధాలు చేసి ఆదేశ అధ్యక్షులను, సైనిక అధికారులను చంపిన ఘోరమైన నేర చరిత్ర అమెరికాకు ఉందన్నారు. ఇప్పుడు ఆయిల్ తనకి ఇవ్వలేదని ఇరాన్ పై ఇజ్రాయిల్ తో కలిసి అమెరికా యుద్ధం చేస్తుంది. యుద్ధం కారణంగా మనదేశంలో ఇప్పటికే గ్యాస్ , ఆయిల్ దొరకక రెస్టారెంట్లు, హోటల్, బంకులు మూసేస్తున్నారు.పెట్రోల్, డీజిల్ కొరత కారణంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగే పరిస్థితి ఏర్పడుతున్నది. ఇంట్లో వాడే గ్యాస్ సిలిండర్ ధర కూడా 1500 రూపాయలకు చేరుకున్నదనీ, మరొకవైపు డాలర్తో రూపాయి విలువ 119 రూ.అత్యంత కనిష్ట స్థాయికి దిగజారిందన్నారు. దీని ప్రభావం భారత ఆర్థిక వ్యవస్థపై పడుతుంది. యుద్ధం సాగుతో మనదేశంలో గ్యాస్, పెట్రోలు నిత్యవసర ధరలు పెంచడాన్ని తక్షణమే ఆపాలని, యుద్ధం వద్దు ప్రపంచ శాంతి వర్ధిల్లాలి అని శ్రామిక, కష్టజీవులందరూ అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా గొంతెత్తాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ.ఐ.ఎఫ్. టి. యు న్యూ జిల్లా నాయకులు ఐతిరెడ్డి అప్పలనాయుడు, గోవాడ షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు రా.రాము నాయుడు, ఆర్ సూరిబాబు, నవయువ సమాఖ్య జిల్లా కన్వీనర్ ఎన్. భాస్కర్, స్త్రీ విముక్తి సంఘటన జిల్లా కన్వీనర్ ఓ లక్ష్మీ కుమారి, రైతుకూలీ సంఘం జిల్లా వైస్ ప్రెసిడెంట్ పి.రమేష్, కమిటీ సభ్యులు .శ్రీనివాస్, వడ్డాది నాయుడు, వై. రాజు, షేక్ హుస్సేన్,తదితరులు పాల్గొన్నారు.

For a pure tomorrow.. జయహే

# పారిశ్రామికవేత్తలుగా వడ్డెర్లు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**వడ్డెర సామాజిక వర్గీయులకు ఆర్థిక, సామాజిక భరోసే మా లక్ష్యం**

**సీఎం, డిప్యూటీ సీఎం , మంత్రి నారా లోకేశ్ ధన్యవాదాలు**

**అమరావతి (జయ జయహే)**

వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, వారిని ఆర్థికంగా మేలు చేయడమే సీఎం చంద్రబాబు సంకల్పమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత స్పష్టంచేశారు. దీనిలో భాగంగానే వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయింపుల్లో 15 శాతం మేర రిజర్వేషన్లు కల్పిస్తున్నామన్నారు. సీనరేజీలో 50 శాతం మినహాయింపు ఇవ్వడానికి కూడా కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గురువారం జరిగిన కేబినెట్ భేటీలో మంత్రిమండలి బిల్లు కూడా ఆమోదించిందని తెలిపారు. ఎన్నికల ముందు యువగళం పాదయాత్ర సందర్భంగా మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన హామీని నెరవేర్చడంపై హర్షం వ్యక్తంచేశారు. మాటల నిలబెట్టుకున్నందకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు మంత్రి సవిత ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం



ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఎన్నికల ముందు మంత్రి నారా లోకేశ్ యువగళం పాదయాత్ర నిర్వహించారని, ఆ సమయంలో వడ్డెర సామాజిక వర్గీయులు ఆయన్ని కలిసి తమ గోడును వెళ్లబోసుకున్నారన్నారు. రాళ్లు కొట్టడం, మట్టి పనులు చేసుకోవడం తమ జీవనోపాధిని, ప్రభుత్వ ఆధీనంలోని కొండ పోరంబోకు భూముల్లో మైనింగ్ లీజులు కల్పిస్తే తాము గౌరవప్రదంగా జీవనం సాగిస్తామని మంత్రి లోకేశ్ కు అప్పట్లో వినతిపత్రం అందజేశారు. వడ్డెర సామాజిక వర్గీయులు వినతికి సానుకూలంగా స్పందించిన లోకేశ్, తాము అధికారంలోకి రాగానే తప్పకుండా న్యాయం చేస్తామని అప్పట్లో భరోసా ఇచ్చారని మంత్రి సవిత గుర్తు చేశారు. ఇచ్చిన హామీకి కట్టుబడుతూ, వడ్డెర సొసైటీలకు మైనింగ్ లీజులు కేటాయించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. దీనిలో భాగంగా సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలో భేటీ అయిన మంత్రిమండలి సమావేశంలో మైనింగ్ లీజుల్లో వడ్డెర సొసైటీలకు 15 శాతం మేర రిజర్వేషన్లు కేటాయిస్తూ మంత్రిమండలి ఆమోదం తెలిపడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. సీనరేజీలో కూడా 50 శాతం ఫీజు మినహాయించాలని ఆ బిల్లులో ఉందన్నారు. ఎన్నికల హామీని నెరవేర్చినందుకు సీఎం చంద్రబాబుకు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు, మంత్రి నారా లోకేశ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మైనింగ్ లీజుల్లో కేటాయింపులు, సినరేజీ మినహాయింపులపై కూటమి ప్రభుత్వం త్వరలోనే జీవో జారీచేయనుందని వెల్లడించారు. త్వరలో ప్రారంభం కాబోయే ఆదరణ 3.0 పథకంలో వడ్డెర్లకు ప్రాధాన్యమివ్వనున్నామన్నారు. మైనింగ్ లో వినియోగించేలా వడ్డెర్లకు ఆధునిక మిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. వెనుకబడిన వడ్డెర్లను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్నదే సీఎం చంద్రబాబు లక్ష్యమన్నారు. అందుకనుగుణంగా మైనింగ్ లీజుల కేటాయింపుల్లో వడ్డెర సొసైటీలకు ప్రాధాన్యమిస్తున్నామని మంత్రి సవిత తెలిపారు.

# రాష్ట్రంలో 96 కోర్టుల ఏర్పాటు

**వాటి నిర్వహణ కోసం 1730 పోస్టులకు గ్రీన్ సిగ్నల్**

**సత్వర న్యాయం, పెండింగ్ కేసుల తగ్గింపు కోసం కృషి**

**రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**అమరావతి, మార్చి26 (జయ జయహే )**

రాష్ట్రవ్యాప్తంగా 2026-27 లో 96 క్రొత్త మరియు అదనపు కోర్టుల ఏర్పాటు కోసం చేసిన ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ సమావేశం అనంతరం న్యాయశాఖకు సంబంధించిన అంశాలకు సంబంధించి ఆమోదం లభించిన వివరాలను మంత్రి ఒక ప్రకటనలో వెల్లడించారు. పెండింగ్ కేసుల తగ్గింపు కోసం, సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు కొత్త కోర్టుల ఏర్పాటు కోసం హైకోర్టు రిజిస్ట్రార్( పరిపాలన విభాగం ) ప్రతిపాదించడం జరిగిందని, ఈ ప్రతిపాదనకు మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలపడం జరిగిందని పేర్కొన్నారు. కొత్తగా ఏర్పాటు కానున్న కోర్టులలో వివిధ స్థాయిలలో, విధి నిర్వహణ నిమిత్తం 1730 పోస్టులను సృష్టించేందుకు కూడా మంత్రివర్గ సమావేశంలో ఆమోదం తెలిపినట్లు మంత్రి వెల్లడించారు. కొత్తగా మరియు అదనంగా ఏర్పాటు కానున్న కోర్టులలో డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ స్థాయి




కోర్టులు 12, సీనియర్ సివిల్ జడ్జి స్థాయి కోర్టులు 25, జూనియర్ సివిల్ జడ్జి స్థాయి కోర్టులు 59 ఏర్పాటు కానున్నట్లు న్యాయ శాఖ మంత్రి ఫరూక్ తెలిపారు.



# సబ్సిడీ మీద రుణాలు ఎప్పుడు ఇస్తారు

**ఏడిసి చైర్మన్ బలిరెడ్డి సత్యనారాయణ**

**అగనంపూడి (జయ జయహే)**

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ గుడివాడ సుధారాణిని బలిరెడ్డి సత్యనారాయణ, హ్యూమన్ రైట్స్ స్టేట్ సెక్రెటరీ సిహెచ్ ఆశ జ్యోతి కలిసి గత ఏడాది మార్చి నెలలో బీసీ ఎస్సీ వర్గాలకు సబ్సిడీ మీద రుణాలు ఇస్తారు అని ప్రభుత్వం చెప్పడంతో జీవీఎంసీలో దరఖాస్తు చేసుకోగా అవి ఎకౌంటు ఉన్న బ్యాంకులకు జివిఎంసీ వారు దరఖాస్తు ఫారాలు పంపించడం జరిగిందని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో కూడా రుణాలు ఇవ్వడం జరుగుతుందని ప్రకటించారు. ఏడాది జరుగుతున్న ఇంకా రుణాలు ఇవ్వకపోవడంతో ఆందోళన చెందుతున్నారని ఎప్పుడు ఇస్తారని అడగడం జరిగినది. గుడివాడ సుధారాణి మాట్లాడుతూ సబ్సిడీ రుణాలు గురించి జీవీఎంసీ లో దరఖాస్తు చేసుకున్న మా బ్యాంకు ఎకౌంటు దారులు లిస్టు మాకు వచ్చిందని వారిలో అర్హులను ఎంపిక చేసి లిస్టు ఆల్రెడీ జివిఎంసీ వారికి పంపించడం జరిగిందని మాకు ప్రభుత్వం నుండి ఎటువంటి ఆదేశాలు రాలేదని వచ్చిన వెంటనే వారికి మెసేజ్ చేసి చెప్పడం జరుగుతుందని అన్నారు.



# పి ఫోర్ అమలుపై ఆరా తీసిన అధికారులు

**మాడుగుల మార్చి 26 జయ జయహే**

మాడుగుల మండలం తాటిపర్తి, శంకరం గ్రామ పంచాయితీల్లో గురువారం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత అధికారుల బృందశీ పర్యటించింది. పి4 విధానములో భాగముగా బంగారు కుటుంబాలను ఈ సందర్భంగా పరామర్శించారు. అలాగే వివో ఏ ల కు యాప్ నాలెడ్జి ను కూడా ఈ సందర్భంగా పరిశీలించి వాటి గురించి వివరణ అడిగారు. అలాగే డ్వాక్రా సంఘాల సభ్యులు తీసుకున్న రుణాలు వినియోగం వారి పొందిన ప్రయోజనాలు వంటి వాటి గురించి కూడా మహిళలను అడిగి తెలుసుకున్నారు. వివో ఎలా పనితీరు గురించి ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ప్లానింగ్ డిపార్ట్మెంట్ అధికారి లోకేష్, చంద్రశేఖర్, ఎండి ఓకే అప్పారావు స్థానిక అధికారులు పాల్గొన్నారు

# అన్నదమ్ములకు అత్యున్నతపట్టాల అందజేత

**విశాఖపట్నం (జయ జయహే )**

విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీ 91వ, 92వ కన్వకేషన్ వేదికపై ఒక అరుదైన ఘట్టం చోటు చేసుకుంది. హాజరైన సభాసదులు మురిసిపోయే కన్నుల పంట ఆ దృశ్యం. అన్నదమ్ములిద్దరూ ఒకేసారి అత్యున్నతమైన పట్టాలను స్వీకరించిన ఘనమైన వేడుక. వివరాల్లోకెళితే విశాఖపట్నం షీలానగర్ ప్రాంతంలో నివసిస్తున్న కుదమ గోపి, లత దంపతులు సాధారణ మధ్య తరగతి కుటుంబమైనా శక్తికి మించి, వీరి ఇద్దరి కుమారులనూ చదివించారు. కాబట్టే ఈ దంపతులు నేడు ఎందరికో ఆదర్శప్రాయమైనారు. అమ్మానాన్నల ఆశయాన్ని గౌరవిస్తూ, కుదమ మణికంఠ సాయి శ్రీనివాస్, కుదమ సాయి చరణ్ లనే ఆ సోదర ద్వయం గొప్ప విద్యార్హతలు సాధించి నేడు అందరి ప్రశంసలు పొందారు. పెద్ద కుమారుడు మణికంఠ సాయి శ్రీనివాస్ ఆంధ్రా యూనివర్సిటీలో బి.టెక్, ఆంధ్రా యూనివర్సిటీలోనే ఎం.టెక్ ను ఎలక్ట్రానిక్ ఇ.సి.ఇ.విభాగంలో పూర్తి చేసి, ప్రస్తుతం బెంగుళూరు పారస్ డిఫెన్స్ ప్రయివేట్ లిమిటెడ్ లో ఉద్యోగిగా సేవలందిస్తున్నారు. రెండో కుమారుడు సాయి చరణ్ ఆంధ్రా




యూనివర్సిటీలో బి.టెక్ చదివి, రూర్కెలా నిట్ లో ఎం.టెక్ ను పెట్రో కెమికల్ విభాగంలో పూర్తి చేసి, హైదరాబాద్ ఐ.ఐ.టీ.లో పి.హెచ్.డి. ద్వితీయ సంవత్సరం పూర్తి చేయనున్నారు. వీరిద్దరికీ నేడు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో 91వ, 92వ కన్వకేషన్ సందర్భంగా వైస్ ఛాన్సలర్ చేతులమీదుగా సదరు విద్యార్హతల పట్టాలను ప్రదానం గావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్, విద్యా శాఖా మంత్రివర్యులు నారా లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరుకాగా, వారి సమక్షంలో ఈ గౌరవ సత్కారం స్వీకరించిన అన్నదమ్ములిద్దరూ, అందరిచే మిక్కిలి అభినందనలు పొందారు. పెద్ద కుమారుడు మణికంఠ సాయి శ్రీనివాస్ మాట్లాడుతూ భవిష్యత్తులో సైంటిస్ట్ గా దేశానికి, ప్రపంచానికి సేవలనందిస్తానని అన్నారు. అలాగే రెండవ కుమారుడు సాయి చరణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రొఫెసర్ గా పనిచేసి విద్యార్థులను విజ్ఞానులుగా తీర్చిదిద్ది దేశానికి అందిస్తానని అన్నారు. కుదమ గోపి, లత దంపతులను, కుమారులిద్దరినీ వారి కుటుంబ సభ్యులు, బంధు మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ, శుభాకాంక్షలు తెలిపారు.



## ప్రభుత్వ చర్యలపై

# మండిపడ్డ వైసీపీ

**చోడవరం,మార్చి 26,జయ జయహే**

అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో గల తగరంపూడి గ్రామంలో గల మాజీ మంత్రి స్వర్గీయ గుడివాడ గురునాధ రావు విగ్రహాన్ని ధ్వంసం చేస్తున్న కూటమి ప్రభుత్వ కీచక చర్యలను వ్యతిరేకిస్తూ గురువారం వైఎస్ఆర్సిపి శ్రేణులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి గుడివాడ అమర్నాథ్, ఎలమంచిలి నియోజకవర్గ సమన్వయకర్త కరణం ధర్మశ్రీ, మాడుగుల మాజీ ఎమ్మెల్యే ప్రస్తుత శ్రీకాకుళం సంయుక్త జిల్లాల కోఆర్డినేటర్ మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్త బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి జిల్లా అధ్యక్షులు భరత్, అనకాపల్లి జిల్లా నాయకులు బొడ్డేటి ప్రసాద్,జిల్లా అధ్యక్షులు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ విధానాలను తీవ్రంగా తప్పు పట్టారు.ఉమ్మడి జిల్లాలో డైనమిక్ లీడర్ గా పేరుగాంచిన గుడివాడ గురునాథరావు నేడు మన మధ్య లేకపోయినా యువతకు ,పార్టీ శ్రేణులకు ఆయన ఒక స్ఫూర్తిగా నిలిచారని అన్నారు.అలాంటి వ్యక్తి విగ్రహాన్ని కూటమి ప్రభుత్వం ధ్వంసం చేయడం విచారకరమన్నారు. ఈ విధానాలను ప్రభుత్వం విడనాడి,విగ్రహానికి రక్షణ కల్పించాలని కోరారు.



## కోళ్ల పెంపకంపై

# గిరిజనులకు శిక్షణ

**మాడుగుల,మార్చి 26 జయ,జయ హే**

మాడుగుల మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం మండలంలో ఆసక్తి గల గిరిజన లబ్ధిదారులకు ట్రైకార్ పథకం ద్వారా మంజూరు చేయబోయే కోళ్ల పెంపకం యూనిట్లు కోసం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డా. చిట్టి నాయుడు మాట్లాడుతూ..ఈ శిక్షణ పొందిన వారికి 15 వేల రూపాయల విలువ చేసే 45 రోజులు వయసు గల 50 ఆశీల్ జాతి కోడి పిల్లల యూనిట్, కోళ్ళ దాణా, మందులు, టీకాలు,కోళ్లకు నివాస సౌకర్యం అందిస్తారన్నారు. ఈ శిక్షణ లో కోళ్ల యూనిట్ మంజూరు చేసిన అనంతరం లబ్ధిదారులు తీసుకోవలసిన జాగ్రత్త లను వివరించారు.ఈ కార్యక్రమానికి మండల పరిషత్ అద్యక్షులు తాళ్లపురెడ్డి రాజారామ్ సెఫా ఆర్గనైజేషన్ సి. యి. ఓ వరలక్ష్మి, పశు వైద్యులు డా. శివ కుమార్, డా. మణి లక్ష్మణ్, లైవ్ స్టాక్ అసిస్టెంట్ వర్మ పశు సంవర్ధక సహాయకులు శివ, శ్రీను, మణికంఠ, గోవింద్, రమేష్ పాల్గొన్నారు.

# దేశ ప్రజలకు శ్రీరామ నవమి శుభాకాంక్షలు

**రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు**

**అమరావతి, మార్చి 26:లి (జయ జయహే)**

శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలందరికీ రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ, శ్రీరాముడు సత్యం, ధర్మం, న్యాయం, కర్తవ్యనిష్ఠకు ప్రతీకగా నిలిచిన మహనీయుడని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శాలను జీవితంలో ఆచరిస్తే సమాజంలో శాంతి, సామరస్యాలు నెలకొంటాయని తెలిపారు. శ్రీరాముని జీవితం మనకు మార్గదర్శకమని ఆయన అన్నారు. కుటుంబ విలువలు, పెద్దల పట్ల గౌరవం, సమాజం పట్ల బాధ్యత వంటి లక్షణాలు ప్రతి ఒక్కరిలో పెంపొందాలని రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు ఆకాంక్షించారు.



## భీమిలికి రూ.38.96 కోట్ల

# జల్ జీవన్ మెషీన్ నిధులు

**భీమిలి, మార్చి 26:(జయ జయహే)**

జల్ జీవన్ మెషీన్ కింద గ్రామీణ మంచినీటి వ్యవస్థను పటిష్టం చేయడం కోసం భీమిలి నియోజకవర్గానికి రూ. 38.96 కోట్లు మంజూరు చేస్తూ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల్లో 79 పనులకు ఈ మొత్తాన్ని ఖర్చు చేసేలా స్పెషల్ చీఫ్ సెక్రటరీ శశి భూషణ్ కుమార్ ఆదేశాలిచ్చారు. భీమిలి నియోజకవర్గంలో పెండింగ్ పనులకు అధిక నిధులు ఇవ్వాలని సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దృష్టికి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీసుకువెళ్లడంతో భారీగా నిధులు విడుదలయ్యాయి. రాష్ట్రవ్యాప్తంగా 3 వేల పనులకు గాను రూ. 1,814 కోట్లు కేటాయించారు.

# ఏయూ అంటే వసుధైక కుటుంబం

### ఐక్యత, వైవిధ్యతలు మన బలం

### శాంతి, సుస్థిరతకు యువత పాటు పడాలి

### అనకాపల్లి కలెక్టర్ విజయ్ కృష్ణన్

**ఏయూ క్యాంపస్, మార్చి 26, జయ జయహే :**

వసుధైక కుటుంబానికి నిదర్శనంగా ఆంధ్రవిశ్వవిద్యాలయం నిలుస్తోందని అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో భాగంగా బీచ్‌రోడ్డులోని కన్వెన్షన్ సెంటర్ వేదికగా గురువారం సాయంత్రం నిర్వహించిన అంతర్జాతీయ విద్యార్థుల సాంస్కృతిక విభావరిని ఆమె ప్రారంభించారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలలో తాను పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు. అనంతరం విజయ కృష్ణన్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఏయూకు ఉన్న ప్రతిష్టకు నిదర్శనంగా నేడు మీ రంతా ఇక్కడ విద్యను అభ్యశించడం నిలుస్తుందన్నారు. విద్య రంగంలో ఏయూ ఒక విలువైన రత్నంగా విరాజిల్లుతోందన్నారు. ఐక్యత, వైవిధ్యతలే మన బలమని చెప్పారు. యువతరం శాంతి, సుస్థిరతకు పాటు పడాలని సూచించారు. ఏయూ అత్యుత్త నాణ్యత ప్రమాణాలతో విద్యను అందిస్తోందన్నారు. ప్రపంచం నేడు అనుసంధానించబడిందని, విభిన్న దేశాల సంస్కృతులు పంచుకుంటూ, సామరస్య జీవనం సాగించాలన్నారు.అంతర్జాతీయ విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా దీనిని తీర్చిదిద్దిన ఏయూ అధికారులను అభినందించారు. నృత్యం, సంగీతం, కలలకు నిదర్శనంగా




ఈ వేదిక నిలవాలని ఆకాంక్షించారు. ఏయూ వీసీ ఆచార్య జి.పి రాజశేఖర్ మాట్లాడుతూ ఏయూ నిర్వహిస్తున్న ప్రత్యేక కార్యక్రమాలలో ఇది ఒకటిగా నిలుస్తుందన్నారు. కొద్ది రోజుల క్రితం నిర్వహించిన ఫుడ్ ఫెస్టివల్‌కు అనూహ్య స్పందన వచ్చిందన్నారు. అదే విధంగా అంతర్జాతీయ విద్యార్థుల సాంస్కృతిక ఉత్సవానికి సైతం మంచి ఆదరణ లభిస్తోందన్నారు. విద్యార్థులు తమ కళలను, సాంస్కృతిక ప్రదర్శనలు అందిస్తారన్నారు. అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్ మాట్లాడుతూ 57 దేశాలకు చెందిన 1150 మంది విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యశిస్తున్నారన్నారు. కార్యక్రమంలోఅసోసియేట్ డీన్‌లు ఆచార్య ఎన్.ఎం యుగంధర్, ఆచార్య విజయశాంతి, పలువురు ఆచార్యులు, డీన్‌లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో అలరించాయి. ప్రత్యేక వస్త్రధారణలతో, ఆకట్టుకునే ఆహార్యంతో తమ దేశ సంస్కృతిని, సాంప్రదాయాలు, నృత్య రీతులను పరిచయం చేస్తూ నిర్వహించిన కార్యక్రమం ఆద్యంతం అలరించింది.




## పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలలను వెంటనే ప్రారంభించాలి

### పిపిపి వద్దు- ప్రభుత్వమే ముద్దు.

### ప్రభుత్వ మెడికల్ కళాశాల పరిరక్షణ కమిటీ

**పులివెందుల (జయ జయహే)**

పులివెందులతో సహా రాష్ట్రంలో నిర్మాణంలో ఉన్న పది ప్రభుత్వ వైద్య కళాశాలలను త్వరలో పూర్తిచేసి ఈ విద్యా సంవత్సరం నుండే ప్రభుత్వ రంగంలో ప్రారంభించాలని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.ఈనెల 26వ తేదీ గురువారం న గుంటూరు పులివెందుల ప్రభుత్వ వైద్య కళాశాలను భారత కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య,కాంగ్రెస్ మీడియా కమిటీ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సింగారెడ్డి సతీష్ కుమార్ రెడ్డి,సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కే. ప్రభాకర్ రెడ్డి,సామాజిక ఉద్యమ నేత ప్రొఫెసర్ సి.రామచంద్రయ్య,వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర అధ్యక్షులు కే. నారాయణ,బిసి చైతన్య సమితి రాష్ట్ర అధ్యక్షులు బీసీ రమణ వివిధ విద్యార్థి యువజన, పౌరసంస్థల నేతలు,ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ అలా వెంకటేశ్వర్లు,జనచైతన్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి,సామాజికవేత్త డాక్టర్ వసుంధర కుర్ర నేతృత్వంలో వందలాదిమంది పులివెందుల మెడికల్ కళాశాలను సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య ప్రసంగిస్తూ పీపీపీ విధానంలో వైద్య కళాశాలను నిర్మిస్తే రిజర్వేషన్లు అమలు కావని,పేద విద్యార్థులు, ప్రతిభావంతులైన విద్యార్థులు నష్టపోతారని,పేద రోగులకు వైద్యం ఉచితంగా లభించదని వివరిస్తూ ప్రభుత్వం వైద్య రంగంలో పిపిపి విధానానికి స్వస్తి పలకాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రభుత్వాన్ని ప్రైవేటుపరం చేసే టట్లు ఉందని ఈశ్వరయ్య ఎద్దావ చేశారు.కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి మాట్లాడుతూ పులివెందల మీద, కడప జిల్లా మీద చంద్రబాబు కక్ష కట్టడం శోచనీయమని ఆవేదన వెల్లబుచ్చారు.దాదాపు 150 కోట్ల రూపాయల విలువచేసే 50 ఎకరాల భూమిని, 412 కోట్ల రూపాయలతో నిర్మించిన భవనాలను ప్రైవేటు వాళ్లకు అప్పజెప్పాలనే ధోరణిని విడనాడాలని కోరారు




## విద్యతోనే సామాజిక ప్రగతి

### కాజ్ ఫౌండేషన్ సేవలు ప్రారంభం

### విద్యా వ్యవస్థ బలోపేతానికి తమదైన పాత్ర పోషిస్తామని పునరుద్ఘాటన

**అనకాపల్లి రూరల్: (జయ జయహే)**

నాణ్యమైన విద్య అందించడంతో పాటు అంకిత భావంతో పని చేసే ఉపాధ్యాయులు ఉన్నప్పుడే విద్యార్థుల కలలు సాకారం అవుతాయని కాజ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు వంటెద్దు సురేష్ అన్నారు. అనకాపల్లి మండలం ఎరుకులవానిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో కాజ్ ఫౌండేషన్ సేవలను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, పాఠశాల హెచ్ఎం కొణతాల ఫణిభూషణ శ్రీధర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో విద్యోపకరణ కిట్లు, పండ్లు పంపిణీ చేశారు. దివంగతులైన తమ కుటుంబ సభ్యులు కల్లివిల్లి కూర్మయ్య, వంటెద్దు అప్పారావు, వంటెద్దు జగన్నాథం జ్ఞాపకార్థం పాఠశాలకు సోలార్ లైట్లు, రానున్న విద్యా సంవత్సరం నాటికి ఓపెన్ లైబ్రరీ(స్వేచ్ఛా గ్రంథాలయం) నిర్మాణం చేపట్టనున్నట్లు వ్యవస్థాపకులు ప్రకటించారు. విద్యా ద్వారా సామాజిక ప్రగతి సాధనకు ముందడుగు కాజ్ ఆవిష్కరణ ఉద్దేశాన్ని హెచ్ఎం అభినందించారు. కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ అరిగా శ్రీనివాసరావు, సభ్యులు శివప్రసన్న కుమార్ అవధూత, ఉపాధ్యాయులు కేవన్ మూర్తి, బీవైఎస్ఎన్ కృష్ణారావు, డి.శ్రీలత, జి.ఉమ, కె.కుమారి, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, సన్జో ఎనర్జీస్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.





## సీఎం చంద్రబాబును కలిసిన చొక్కాకుల

**అనకాపల్లి జిల్లా, (జయ జయహే)**

నక్కపల్లి లో ఆర్సెలాల్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని మర్యాదపూర్వకంగా కలిసిన బిజెపి పార్టీ సీనియర్ నాయకులు చొక్కాకుల వెంకటరావు .




## బాలికలను కాపాడే సంజీవని హెచ్.పి.వి. వ్యాక్సిన్

### టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ

**విశాఖపట్నం, మార్చి 26, జయ జయహే**

బాలికల్లో గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్.పి.వి. వ్యాక్సినేషన్ భీమిలి నియోజకవర్గంలో నూరు శాతం లక్ష్యాన్ని చేరుకునేలా అందరూ బాధ్యత తీసుకోవాలని టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ పిలుపునిచ్చారు. ఎంవీపీ కాలనీలోని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు క్యాంప్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఉన్న 4,208 విద్యార్థినుల్లో 809 మందికి విజయవంతంగా వ్యాక్సినేషన్ పూర్తి చేసినట్టు వెల్లడించారు. 7 కోల్డ్ చైన్ పాయింట్స్ లో వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచామన్నారు. 14 వ సంవత్సరం నుంచి 15 వ సంవత్సరంలోకి అడుగు పెట్టే బాలికలు ఈ వ్యాక్సిన్ తీసుకోవడం ద్వారా గర్భాశయ క్యాన్సర్ రాకుండా ప్రాణాలు కాపాడుకోవచ్చని తెలిపారు. విద్యాసంస్థల్లో నిరంతరం అవగాహన శిబిరాలు ఏర్పాటు చేసి వ్యాక్సినేషన్ ప్రాధాన్యాన్ని ప్రచారం చేయాలని కోరారు. బాలికల్లో, వారి తల్లిదండ్రుల్లో ఉన్న అనుమానాల్ని నివృత్తి చేసి చైతన్యం తేవాలన్నారు. మండల, జీవీఎంసీ వార్డు స్థాయిల్లో పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. ఆశా వర్కర్లు ఎ.ఎన్.ఎం. ల ద్వారా విద్యార్థినులను సమీపంలోని ఆరోగ్య కేంద్రాలకు తీసుకు వెళ్లి వ్యాక్సినేషన్ చేయించడం ద్వారా మంచి ఫలితాలు వస్తాయన్నారు. మధురవాడ, ఆర్.తాళ్లవలస ఆరోగ్య కేంద్రాలను సందర్శించి వ్యాక్సినేషన్ తీసుకున్న బాలికల ఆరోగ్యం గురించి వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. కూటమి నాయకులు చిక్కాల విజయ్ బాబు, గాడు చిన్ని కుమారి లక్ష్మి, కురుమిన లీలావతి, బోయి రమాదేవి, మంగాదేవి, సరగడ అప్పారావు, గరే గుర్నాథ్, కోరాడ రమణ, నాగోతి సత్యనారాయణ, పిల్లా మంగమ్మ, కానూరు అచ్యుతరావు,వి శోభారాణి, డాక్టర్ మల్లికార్జున్, డాక్టర్ దీపిక, డాక్టర్ ప్రశాంతి, విద్యా, వైద్య, జీవీఎంసీ అధికారులు పాల్గొన్నారు

## నేడు ప్రేమ సదన్‌లో శ్రీ సీతారామ కళ్యాణం

**విశాఖపట్నం, మార్చి 26, జయ జయహే :**



భగవాన్ శ్రీ సత్య సాయిబాబా వారి దివ్య అనుగ్రహ ఆశీస్సులతో ఎం.వి.పి శ్రీ సత్య సాయి ప్రేమ సదన్ మందిరంలో శుక్రవారం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు సిటీ సేవా సమితి కన్వీనర్ సాయి కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. చైత్ర శుద్ధ నవమి శుక్రవారం ఉ 9:30 గంటల నుండి కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. మధ్యాహ్నం 12:30 గంటలకు కళ్యాణ విందు, ప్రసాద వితరణ, సాయంత్రం 5 గంటలకు వేదం, అష్టోత్రం, సిటీ సమితి గాయకులచే ప్రత్యేక నామ సంకీర్తన, అనంతరం స్వామివారికి మంగళహారతి కార్యక్రమాలు జరుగుతాయని వెల్లడించారు.

## హెటిరో ఫార్మా వాక్ ఇన్ ఇంటర్వ్యూలు

### ప్రిన్సిపాల్ యన్ వీ వేణుగోపాల్

**శ్రీకాకుళం (జయ జయహే)**



స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు లోగల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో ప్రముఖ ఫార్మ కంపెనీ హెటిరో డ్రగ్స్ వాక్ ఇన్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. ఈనెల అనగా మార్చి 29వ తేదీ ఆదివారం హెటిరో డ్రగ్స్ ఫార్మా కంపెనీ వారు తమ కళాశాలలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నారని కళాశాల ప్రిన్సిపాల్ యన్వీ. వేణుగోపాల్ , డైరెక్టర్ బిఎస్.చక్రవర్తి, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బిఎస్సి కెమిస్ట్రీ , ఎమ్మెస్సీ కెమిస్ట్రీ, బిఫార్మా , ఎం.ఫార్మా ఐటిఐ , డిప్లొమా చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులతోపాటుగా , నిరుద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరు కాగల తలచిన విద్యార్థులు ఉదయం 9 గంటలకు స్థానిక ఆర్ట్స్ కళాశాల రోడ్డు లోగల కాకినాడ శ్రీ ఆదిత్య డిగ్రీ కళాశాలలో హాజరు కాగలరని తెలిపారు. ఇంటర్వ్యూకి వచ్చే విద్యార్థులు తమ సర్టిఫికెట్లు, ఐడెంటిటీ కార్డు తీసుకుని రావలసిందిగా తెలియజేశారు.

For a pure tomorrow..
జయహో




## నటన పరంగా ఇప్పుడు నేను పూర్తిగా సిద్ధం

దర్శకులు మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్‌లు రాశామని చెప్పడమే అతి పెద్ద అవార్డు అంటోంది కథానాయిక మృణాల్ ఠాకూర్. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె హిందీ చిత్రసీమ వెలుపల గుర్తింపు పొందడం గురించి పలు ఆసక్తికరమైన సంగతుల్ని పంచుకుంది. ''చిత్రపరిశ్రమలో నేను ఒక్కో మెట్టు ఎక్కుతూ వస్తున్నాను. బహుశా ఇండస్ట్రీ తొలినాళ్లలో నటన పరంగా నేను రెడీగా లేనేమో. కానీ, ఇప్పుడు నేను పూర్తిగా సిద్ధంగా ఉన్నాను. మిమ్మల్ని దృష్టిలో పెట్టుకుని స్క్రిప్ట్ రాశామని దర్శకులు చెప్పడమే నాకు దక్కిన అతిపెద్ద పురస్కారం. నిజమే నేను చేసిన మొదటి తెలుగు సినిమా 'సీతారామం' బ్లాక్ బస్టర్ అయింది. దాంతో నటిగా నాకు దక్షిణాదిలో మంచి గుర్తింపు దొరికింది. ఆ విధంగానే ప్రపంచవ్యాప్తంగా ఆదరణ పొందాను. ఇప్పుడు నేను చేస్తున్న 'డెకాయిట్' చిత్రాన్ని తెలుగు, హిందీలో తెరకెక్కిస్తున్నారు. ముందుగా సన్నివేశాల్ని హిందీలో రిహార్సల్ చేయాలనుకునేదాన్ని. ఇప్పుడీ విషయంలో కొంచెం మెరుగుపడ్డాన''ని చెప్పుకొచ్చింది. త్వరలోనే 'డెకాయిట్' చిత్రంలో అడివి శేష్ సరసన తెరపై సందడి చేయడానికి సన్నద్ధమవుతుంది మృణాల్.



## 'ధురంధర్2' సరికొత్త రికార్డులివే!

రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యధర్ దర్శకత్వంలో రూపొందిన 'ధురంధర్2'పై ప్రశంసల వర్షం కురుస్తోంది. ఇప్పటికే దక్షిణాది నటులు, దర్శకులు 'సినిమా అద్భుతంగా ఉంది' అంటూ సామాజిక మాధ్యమాల వేదికగా తమ స్పందన తెలియజేశారు. అయితే, బాలీవుడ్ నుంచి వచ్చిన స్పందన చాలా తక్కువ. ఈ నేపథ్యంలో అగ్ర కథానాయకుడు ఆమిర్‌ఖాన్ స్పందించారు. ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ దిల్లీ ఈవెంట్‌లో పాల్గొన్న ఆయన విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. ''నేను ఇంకా సినిమా చూడలేదు. కానీ, ఆ సినిమాకు వస్తున్న ప్రశంసలు విన్నాను. మొన్న 'ధురంధర్1' ఇప్పుడు 'ధురంధర్2' అద్భుత విజయాన్ని అందుకున్నాయి. చిత్ర బృందానికి నా శుభాకాంక్షలు'' అని అన్నారు. దీంతో బాలీవుడ్ అగ్ర తారాగణంలో 'ధురంధర్' గురించి స్పందించిన ఏకైక నటుడిగా ఆమిర్‌ఖాన్ నిలిచారు. మరోవైపు ఇండియన్ బాక్సాఫీస్ 'ధురంధర్2' వద్ద కాసుల వర్షం కురిపిస్తోంది 'ధురంధర్2'. తాజాగా ఈ మూవీ ప్రేక్షకుల ముందుకు వచ్చి వారం రోజులు పూర్తయింది. ఇప్పటివరకూ ఇండియాలో రూ.766 కోట్లు (గ్రాస్) వసూలు చేసినట్లు ట్రేడ్ వర్గాలు అంచనా వేశాయి. ఓవర్సీస్‌లో ఇప్పటికే రూ.250 కోట్లకు పైగా రాబట్టింది. దీంతో ప్రపంచవ్యాప్తంగా మొత్తం కలెక్షన్లు చూసుకుంటే రూ.1000 కోట్లు దాటేసింది. ఈ ఘనత సాధించిన 10వ భారతీయ చిత్రంగా 'ధురంధర్2' నిలిచింది. అలాగే హిందీలో 'దంగల్', 'జవాన్', 'పఠాన్', 'ధురంధర్1' చిత్రాల సరసన నిలిచింది. ప్రభాస్ (బాహుబలి2, కల్కి) షారుక్ (పఠాన్, జవాన్)ల తర్వాత వరుసగా రెండు చిత్రాలు రూ.1000 కోట్లు సాధించిన నటుడిగానూ రణ్‌వీర్ రికార్డును తన ఖాతాలో వేసుకున్నారు. మొదటివారం 'పుష్ప2' రికార్డులను సైతం ఈ చిత్రం బద్దలు కొట్టింది. కేవలం హిందీలో అల్లు అర్జున్ మూవీ రూ.425 కోట్లు వసూలు చేయగా, రణ్‌వీర్ మూవీ రూ.546 కోట్లు రాబట్టింది. ఇక హిందీలో ఓపెనింగ్ రోజున రూ.99.10 కోట్లు రాబట్టి, అత్యధిక వసూళ్లు సాధించిన సినిమాగానూ నిలిచింది. ఇప్పటివరకూ రూ.70.3 కోట్లతో 'పుష్ప2' పేరిట ఈ రికార్డు ఉండేది.

## సర్కే చునార్ తేరీ సర్కేలో అశ్లీలం తెలియదు

### దర్శకుడు ప్రేమ్ స్పందన



ప్రేమ్ దర్శకత్వంలో రాబోతున్న 'కేడీ: ది డెవిల్' సినిమాలోని 'సర్కే చునార్ తేరీ సర్కే' పాట వివాదాస్పదమైన విషయం తెలిసిందే.



అన్ని వేదికల్లోనూ ఈ పాటను తొలగించేలా చర్యలు తీసుకోవాలని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) అధికారులను ఆదేశించింది. తాజాగా ఈ పాట వివాదంపై దర్శకుడు ప్రేమ్ స్పందించారు. తనకు కూడా ఆ హిందీ పాట లిరిక్స్ అర్థం తెలియదని అన్నారు. 'ఈ పాట ఐదు భాషల్లో విడుదలైంది. కన్నడలో లిరిక్స్ నేను రాశా. హిందీపై నాకు పట్టులేదు. అందుకే వాటి అర్థం తెలియదు. ప్రస్తుతం దేశంలో ఎన్నో సమస్యలు ఉన్నాయి. ఒకవైపు యుద్ధం, మరోవైపు గ్యాస్ కొరత.. ఇలాంటి వాటి గురించి చర్చించుకుందాం. అంతేగానీ, ఈ పాటను వివాదం చేయాల్సిన అవసరం లేదు' అని అన్నారు. ఇక ఉద్దేశపూర్వకంగానే దీన్ని వివాదం చేస్తున్నారంటూ వస్తోన్న వార్తలను ప్రేమ్ ఖండించారు. తాను వివాదాలకు దూరంగా ఉంటానన్నారు. ఇది ఎమోషనల్ మూవీ అని.. ఇందులో ఆ పాట కేవలం పార్టీలో భాగంగా సరదాగా ఉంటుందని చెప్పారు.

# హైదరాబాద్‌లో వారణాసి నిర్మాణం

### రాజమౌళి మూవీ కోసం భారీ సెట్టింగ్

రాజమౌళి అంటేనే ప్రతి విషయంలోనూ ఎంత అదనపు శ్రద్ధ తీసుకుంటారో తెలిసిందే. ఇక సెట్స్‌పై ఆయన విజన్ మరింత ప్రత్యేకం. తాజాగా వైరలవుతోన్న వారణాసి సెట్ ఇమేజ్‌లు మరోసారి జక్కన్న పనితీరును చాటిచెబుతున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో మహేశ్ బాబు హీరోగా రానున్న చిత్రం 'వారణాసి'. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీప్రియులు దీనికోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో దీనికి సంబంధించిన చిన్న అప్‌డేట్ కూడా క్షణాల్లో వైరల్ అవుతోంది. తాజాగా ఈ సినిమా కోసం వేస్తోన్న సెట్ ఇమేజ్‌లు వైరల్‌గా మారాయి. ఈ సినిమా కాశీ నేపథ్యంలో సాగే విషయమని తెలిసిందే. దీంతో కాశీ నగరాన్ని తలపించేలా సెట్‌ను నిర్మిస్తున్నారు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని పురాతన నగరం వారణాసిని అచ్చుగుద్దినట్లు చూపించేలా దాదాపు 700 మీ 400 అడుగుల విస్తీర్ణంలో ఈ భారీ సెట్‌ను నిర్మించారు. వారణాసిలోని ప్రతి వీధి, ప్రతి కట్టడాన్ని తలపించేలా దీన్ని రూపొందిస్తున్నారు. వేల సంఖ్యలో రిఫరెన్స్ చిత్రాలను, కచ్చితమైన కొలతలను వాడినట్లు చిత్ర బృందం పేర్కొంది. ఇక ఈ సెట్‌లో రత్నేశ్వర్ మహాదేవ్ ఆలయం ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందట. దీని గోపురం వంపు తిరిగి ఉంటుందని ఈ సెట్‌లో ఆ ఆలయాన్ని కూడా అదే కోణంలో, అదే ఎత్తులో రూపొందిస్తున్నట్లు సమాచారం. నిర్మాణ సమయంలో ఏ చిన్న అలంకరణను, శిల్పకళలను మిస్ కాకుండా జాగ్రత్తలు తీసుకున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ త్రేతాయుగం నుంచి 2027 వరకూ సాగనున్నట్లు తెలుస్తోంది. దీనికి అనుగుణంగా వారణాసి నగరం కాలక్రమేణా ఎలా మారిందో చూపించడానికి సెట్‌లో ప్రత్యేక మార్పులు చేస్తున్నారు. అప్పటి కట్టడాల నంచి నేటి ఆధునిక కాలం వరకు ప్రతీది ప్రత్యేక శ్రద్ధతో నిర్మిస్తున్నట్లు తాజాగా టీమ్ పంచుకున్న ఫొటోలు చూస్తే అర్థమవుతుంది. వారణాసిలోని గంగా నది తీరం, అక్కడి పురాతన కట్టడాలను తలపించేలా హైదరాబాద్‌లో ఒక భారీ సెట్‌ను రాజమౌళి నిర్మిస్తున్నట్లు తెలుస్తోంది. రాజమౌళి తన సినిమాల్లో లొకేషన్లకు ఇచ్చే ప్రాధాన్యత గురించి అందరికీ తెలిసిందే. ఈ సినిమాలో ఒక కీలకమైన సన్నివేశం వారణాసి నేపథ్యంలో సాగుతుందని, అందుకే ఈ భారీ సెట్ పనులు జరుగుతున్నాయని సినీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. మహేష్ బాబు ఈ సినిమాలో ఒక సాహసికుడిగా కనిపించబోతున్నారు. గ్లోబ్ ట్రాటింగ్ నేపథ్యంలో సాగే ఈ కథలో భారతీయ సంస్కృతిని ప్రతిబింబించేలా వారణాసి వంటి పుణ్యక్షేత్రాలను కూడా జోడించడం రాజమౌళి మార్క్ అని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ చిత్రాలలోని గ్రాండియర్ చూస్తుంటే, రాజమౌళి మరోసారి ఇండియన్ సినిమా స్థాయిని ప్రపంచ దేశాలకు చాటిచెప్పేలా ప్లాన్ చేస్తున్నట్లు అర్థమవుతోంది. ప్రస్తుతం మహేష్ బాబు తన మేకోవర్ కోసం కఠినమైన శిక్షణ తీసుకుంటున్నారు.





## ఇన్‌స్టాలోకి అన్నా కొణిదెల

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ భార్య అన్నా లెజినోవా ఇప్పుడు సోషల్ మీడియాలోకి అడుగుపెట్టి 'అన్నా కొణిదెల'గా మారింది. ఇన్‌స్టాగ్రామ్‌లో ఆమె ఖాతా ప్రారంభించగానే అభిమానుల నుంచి భారీ స్పందన లభిస్తోంది. ముఖ్యంగా ఆమె తొలి పోస్టు నెటిజన్లను ఆకట్టుకుంటున్నాయి. మొదటి పోస్ట్ సాధారణ పరిచయంకి సంబంధించింది కాగా , రెండో పోస్టులో భర్త పవన్ కళ్యాణ్‌తో కలిసి ఉన్న ఫోటోను షేర్ చేయడం ప్రత్యేకతను సంతరించుకుంది. తన బయోలో 'రష్యన్ హార్ట్, ఇండియన్ సోల్ అని పేర్కొనడం ద్వారా తన వ్యక్తిత్వాన్ని అందంగా వ్యక్తపరిచారు అన్నా లెజినోవా. రష్యాలో జన్మించిన ఆమె, భారతీయ కుటుంబంలోకి కోడలిగా చేరిన తర్వాత రెండు సంస్కృతుల సమ్మేళనంగా జీవిస్తున్నానని తెలియజేసింది. అలాగే ప్రేమ, కృతజ్ఞతలతో జీవిస్తూ నిరంతరం నేర్చుకుంటూనే ఉంటానని కూడా తన ప్రొఫైల్‌లో తెలియజేశారు.

## రామ్ చరణ్ కంటికి సర్జరీ.. చిరు పోస్ట్



రామ్ చరణ్ 'పెద్ది' షూటింగ్‌లో గాయపడిన విషయం తెలిసిందే. ఆయన కంటికి చిన్న సర్జరీ జరిగినట్లు చిరంజీవి సోషల్ మీడియాలో వెల్లడించారు. చరణ్‌కు సర్జరీ చేసిన వైద్యులకు ఆయన ఈ సందర్భంగా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. సర్జరీ గురించి చిరంజీవి స్పందిస్తూ.. ''చరణ్ కనురెప్పకు మీరు సరైన సమయంలో, ఎంతో నైపుణ్యంతో సర్జరీ చేసినందుకు ధన్యవాదాలు. మొదట మాకు కొంత ఆందోళన కలిగినప్పటికీ, మీ మాటలు భయాన్ని పోగొట్టి ధైర్యాన్నిచ్చాయి'' అని పేర్కొన్నారు. చికిత్స అందించిన వైద్యులకు తమ కుటుంబం ఎప్పుడూ కృతజ్ఞతతో ఉంటుందని చిరంజీవి తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. ఈ వార్త తెలుసుకున్న అభిమానులు రామ్ చరణ్ త్వరగా కోలుకోవాలని సోషల్ మీడియాలో పోస్ట్‌లు పెడుతున్నారు రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో రానున్న చిత్రం 'పెద్ది'. ప్రస్తుతం దీని షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్న సమయంలో చరణ్ కంటికి గాయమైంది. కొన్ని రోజుల విశ్రాంతి అనంతరం చరణ్ మళ్లీ షూటింగ్‌లో పాల్గొననున్నారు. శివరాజక◌ుమార్, జగపతిబాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి ఏఆర్ రెహమాన్ స్వరాలు సమకూరుస్తున్నారు. ఈ సినిమా ఏప్రిల్ 30న విడుదల కానుంది.



## బాలకృష్ణకు లైఫ్ టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు

భారతీయ చలనచిత్ర రంగంలో తనదైన ముద్ర వేసిన ప్రముఖ నటుడు నందమూరి బాలకృష్ణకు అరుదైన గౌరవం దక్కింది. బుధవారం సాయంత్రం దేశ రాజధానిలో ఘనంగా ప్రారంభమైన 'ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ దిల్లీ 2026' వేడుకల్లో ఆయనకు ప్రతిష్టాత్మక 'లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్' (జీవితకాల సాఫల్య) పురస్కారాన్ని అందజేశారు. దశాబ్దాలుగా సినిమా రంగానికి ఆయన చేసిన విశేష కృషిని గుర్తిస్తూ నిర్వాహకులు ఈ అవార్డుతో సత్కరించారు. దిల్లీలోని 'భారత్ మండపం' ఈ మెగా ఈవెంట్‌కు వేదికైంది. ముఖ్యమంత్రి రేఖా గుప్తాతో పాటు మంత్రులు కపిల్ మిశ్రా, పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ, నటీమణులు హేమమాలిని, కంగనా రనౌత్, షర్మిలా ఠాగూర్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ఈ ఉత్సవాలను అధికారికంగా ప్రారంభించారు. ఈ వేడుకల్లో బాలకృష్ణతో పాటు ప్రముఖ అలనాటి నటి షర్మిలా ఠాగూర్, దివంగత లెజెండరీ నటుడు ధర్మేంద్ర (ఆయన తరఫున కుటుంబసభ్యులు)ను కూడా లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డుతో గౌరవించారు. ముఖ్యమంత్రి రేఖాగుప్తా చేతులమీదుగా వీరంతా అవార్డులు అందుకొన్నారు. ఈ సందర్భంగా షర్మిలా ఠాగూర్ మాట్లాడుతూ.. వయసు పెరిగేకొద్దీ నటనలో మరింత స్వేచ్ఛ లభిస్తుందన్నారు. దిల్లీ పర్యాటక, రవాణా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ చలనచిత్ర ఉత్సవాలు మార్చి 31 వరకు కొనసాగనున్నాయి. వివిధ భాషా చిత్రాలను ఈ వేడుకలో ప్రదర్శించనున్నారు.

Publisher Suresh Peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com